# సాంస్కృతిక వారసత్వ సంపదగా కూచిపూడి

## కృష్ణాజిల్లా కలెక్టర్ డీకె బాలాజీ

**పెనమలూరు/మచిలీపట్నం, మార్చి5, ప్రభాతవార్త :** ప్రముఖ నాట్యక్షేత్రమైన కూచిపూడి గ్రామాన్ని సాంస్కృతిక వారసత్వసంపద కేంద్రంగా తీర్చిదిద్దుటకు సమగ్ర ప్రాజెక్టు నివేదికను సిద్ధం చేయాలని జిల్లాకలెక్టర్ డీకె.బాలాజీ అధికారులను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం జిల్లాకలెక్టరు



పెనమలూరు నుండి మచిలీపట్నంవస్తూ శ్రీ అమరజీవి పొట్టిశ్రీరాములు విశ్వవిద్యాలయం ఉపకులపతి మునిరత్నం నాయుడుతో కలసి సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కేంద్రప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ పరిధిలో ఠాగూర్ సాంస్కృతిక సముదాయం పథకం క్రింద కూచిపూడిలో ఒక ఆడిటోరియం మ్యూజియం ఏర్పాటు చేయుటకు అవసరమైన ప్రతిపాద నలతో ఏజెన్సీ ద్వారా సమగ్రప్రాజెక్టు నివేదికను డిపిఆర్ తయారు చేయాలన్నారు. ఇందు నిమిత్తం స్థల నిర్ధారణకు మొవ్వమండల తహశీల్దారు ఉపకులపతితో కలసి మ్యాపింగ్ సిద్ధం చేయాలని తెలిపారు. సాంస్కృతిక విభాగం నిపుణులు తాడేపల్లి మాట్లాడుతూ తనకు ఎన్సీ ఈఆర్టీ నుండి కొంత అవగాహన ఉందని బహుళ ప్రయోజన సాంస్కృతిక సముదాయం నిర్మిస్తే బాగుంటుందన్నారు. జిల్లాకలెక్టర్ అధ్యక్ష తన ఒక కమిటీ ఏర్పాటుచేసి ఆ సముదా యంలో పేరొందిన కళారూపాలతో దుకాణాలు ఏర్పాటుచేస్తే బాగుంటుందన్నారు. కూచిపూడి గ్రామంలోని సత్రాన్ని వారసత్వ సంపదగా మార్చేందుకు పర్యాటక ఆకర్షణగా తీర్చిదిద్దేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు. సిద్ధేంద్రయోగి నివసించిన ఇంటిని ఆయన స్మృతులను గుర్తుచేసుకొని సంపదకేంద్రంగా మలిచేందుకు కుటుంబ సభ్యులతో ఆలోచన చేయాలని సూచించారు. కోనేరు నుండి అంతర్గత రహదారులు నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని తక్కువ కాలంలోనే కూచిపూడి నేర్చుకునే కోర్సు ప్రవేశపెట్టాలని తెలిపారు. ఉపకులపతి వెంటనే స్పందిస్తూ మేనెలలో 15రోజులు, 21రోజులతో కోర్సులు చేపట్టుటకు ఈనెల 23వ తేదీన డైరెక్టర్లతో మండలి సమావేశం నిర్వహించి నిర్ణయిస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పర్యాటక శాఖ ఏడి లజ్యాంతనాయుడు, ఏపీటీడీసీఎస్ఈ ఈశ్వరయ్య, ఛీఫ్‌మార్కెటింగ్ అధికారి పద్మారాణి, డిఆర్డీఏపిడి హరిహరనాథ్ జిల్లా పర్యాటక అధికారి రామ్‌లక్ష్మణ్, పంచాయతీరాజ్ ఎస్ఈ రమణరావు, రహదారులు భవనాలశాఖ ఈఈ లోకేష్, పర్యాటక కన్సల్టెంట్ పద్మావతి, మొవ్వమండల తహశీల్దారు మస్తాన్, ఎంపీడీవో సుహాసిని తదితర అధికారులు పాల్గొన్నారు.

### 8న ఉచిత మెగా వైద్య శిబిరం

**తిరువూరు, మార్చి 5, ప్రభాతవార్త :** తిరువూరు ఆర్సీఎం చర్చి ఆధ్వర్యంలో 8న ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ విజయ్ కుమార్ జంగం తెలిపారు. విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) చారిటబుల్ ఫౌండేషన్ సహకారంతో స్థానిక మధిర రోడ్ సహాయమాత చర్చి ఆవరణలో ఉదయం 10 గంటల నుంచి 3 గంటల వరకు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

విజయవాడ వార్త



# ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందిస్తున్నాం : కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్, మార్చి 5, ప్రభాతవార్త :** అన్న క్యాంటీన్‌లో ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందిస్తున్నామని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. గురువారం తన



పర్యటనలో భాగంగా ఆయన కృష్ణలంక నేషనల్ హైవే సాయిబాబా గుడి వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను, పటమట బెంజిసర్కిల్, లబ్బీపేట, మహాత్మాగాంధీ రోడ్, నేషనల్ హైవే ప్రాంతాలన్నీ పర్యటించి నగరంలోని పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో గల ఈన్ని అన్నా క్యాంటీన్‌లలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కల్గకుండా త్రాగునీరు, వాడుకనీరు, అంతరాయం లేకుండా సౌకర్యం కల్పిస్తున్నారని, ప్రజల అభిప్రాయాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ అన్న క్యాంటీన్ నిర్వహణకు ఎప్పటికప్పుడు మెరుగుపరుస్తున్నామని తెలిపారు. ఈ పర్యటనలో సర్కిల్-3 జోనల్ కమీషనర్ కె.షమ్మీ, సిబ్బంది పాల్గొన్నారు.

# నగరంలో పోస్టర్లు నిషేధం : కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్, మార్చి 5, ప్రభాతవార్త :** విజయవాడ నగరం పోస్టర్ రహిత నగరం అని, పోస్టర్లను అతికించడం నిషేధమని, పోస్టర్లు అతికించిన వారు చట్టరీత్యా శిక్షార్హులని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. గురువారం ఉదయం నగరంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పటమట, బెంజిసర్కిల్, ఎంజిరోడ్, పలు ప్రాంతాల్లో పోస్టర్లను తొలగించారని తెలిపారు. విజయవాడ నగరం పోస్టర్ రహిత నగరమైనందున కొన్ని నియమనిబంధనలు పాటించాల్సి ఉంటుందన్నారు. అందులో భాగంగా విజయవాడ నగరంలో ప్రజారోగ్యం, పర్యావరణ పరిస్థితులు దృష్టిలో ఉంచుకొని, నగర సుందరీకరణను కాపాడుకోడానికి నగరంలో ప్రభుత్వ, ప్రైవేటు భవనాలు, ప్రహరీగోడలు, ట్రాఫిక్ డివైడర్లు, కరెంటు పోల్స్, ట్రాఫిక్ ఐలెండ్స్, ఫ్లై ఓవర్లు, బ్రిడ్జిలు తదితర ప్రాంతాలలో పోస్టర్‌లను అతికించడం నిషేధం అని ఆయన పేర్కొన్నారు. లక్ష్యం ఏదైనా సంస్థల వారు తమ ప్రకటనల నిమిత్తం వాల్‌పోస్టర్లను నగరంలో పైన ఉదహరించిన విధంగా ఎక్కడైనా అతికిస్తే వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామని, వారి



వద్ద నుండి అనగా ప్రకటనదారులు, ప్రింటింగ్‌ప్రెస్ వారి నుండి ఒక లక్ష రూపాయల వరకు గరిష్ట ఫెనాలిటీ వసూలు చేయబడునని, నగరంలో ఇప్పటికే పైన ఉదహరించిన ప్రాంతాలలో పోస్టర్లను అతికిస్తే, ప్రింటింగ్ చేసిన వారిని గుర్తించామని, వారందరిపై తగు చర్యలను తీసుకోవడమే కాక, క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని, సదరు ప్రకటనదారులు, ప్రింటింగ్ ప్రెస్ వారికి గమనించగలరని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## ప్రత్యేక పుష్ప అలంకరణలో శ్రీహరి హర పుత్ర అయ్యప్ప

**నందిగామ, మార్చి 5 ,ప్రభాతవార్త:** నందిగామ మండలంలో శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి వారి పాల్గునమాసం ఉత్తర జన్మ నక్షత్ర వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిరసించారు. గురువారం నందిగామ పట్టణంలోని రామలింగేశ్వర నగర్‌లో వేంచేసి ఉన్న శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆలయ అర్చక స్వాములు రాజేష్ శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ స్వామివారికి సుగంధ ద్రవ్యాలు పంచామృతాలతో అభిషేకాలు ప్రత్యేక అలంకరణలు, లక్ష్మీ గణపతి మూలమంత్రి హోమాది క్రతువులు, హరిహరపుత్ర అయ్యప్ప స్వామి వారికి పలు రకాల పుష్పాలతో అష్టోత్తర సహస్రనామ పూజలు వేదోక్తంగా జరిగాయి. ఆలయ ప్రాంగణం అయ్యప్ప స్వామి శరణు ఘోషతో మారు మోగింది. ఈ పవిత్ర కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పరిశ్రమలను స్థాపించండి

## కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ

**పెనమలూరు మార్చి5, ప్రభాతవార్త :** జిల్లాలో పరిశ్రమలకు ఎదురవుతున్న అడ్డంకులన్నీ తొలగిస్తామని పారిశ్రామికవేత్తలు సత్వరమే వారి యూనిట్లు స్థాపించాలని జిల్లా కెలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు. గురువారం పెనమలూరు మండలంలోని కానూరు వెలగపూడి రామకృష్ణ సిద్దార్థ డీమ్డ్‌టుబీ యూనివర్సిటీలో పరిశ్రమల స్థాపన సంబంధిత సమస్యలు అనే అంశంపై సంబంధిత అధికారులు పారిశ్రామికవేత్తలతో కలెక్టర్ సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా



జిల్లాకలెక్టర్ మల్లవల్లి, వీరపనేనిగూడెం, పారిశ్రామిక వాడలలో పరిశ్రమలు నెలకొల్పుటకు పారిశ్రామికవేత్తలకు ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పారిశ్రామికవేత్తలకు కేటాయించిన స్థలాలు లోతట్టుగా ఉండడంతో మట్టితో నింపాలని, వీధిదీపాలు సక్రమంగా వెలిగేలా చూడాలని భద్రతాచర్యలపై ప్రత్యేక దృష్టినిలపాలని కోరారు. మరికొందరు యూనిట్లు నెలకొల్పుటకు స్థలం సరిపోవడంలేదని అదనంగా కొమ్మ వల్లిస్తున్న తాము కోరినంత స్థలం కేటాయించాలని కోరగా అభ్యర్థనను పరిశీలించి ప్రస్తుతం ఉన్న స్థలాన్ని రద్దుచేసి దాని స్థానంలో వారు కోరినంత స్థలాన్ని ఇచ్చేవిధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. మరికొందరు నెలకొల్పాలన్న యూనిట్లకు సంబంధించి బ్యాంకు రుణాలు కోసం పదేపదే వాయిదాలువేస్తూ బ్యాంకులు జాప్యం చేస్తున్నాయని ఫిర్యాదు చేసారు. కేటాయించిన స్థలవిస్తీర్ణంలో తేడాలు ఉన్నాయని డాక్యుమెంటు ప్రకారం భూమిపైలేదని సరిహద్దుల సమస్యలను పరిష్కరించాలని కోరగా సర్వేయర్‌ను కేటాయించి సరిచేస్తామని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఏపీఐఐసీ జెడ్‌ఎం బాబ్జీ, డిఐసి జిఎం వెంకటరావు. జిల్లా ఉద్యాన అధికారి జె.జ్యోతి, ప్రత్యేక అధికారులు జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి షాహిద్‌బాబు, గృహనిర్మాణ సంస్థ జిల్లా అధికారి వెంకటరావు, మార్కెటింగ్ ఎడి నిత్యానందం, డిసిఓ చంద్రశేఖర్, ఆర్డీవో ఎన్ యు ఎన్ఎస్ శ్రీనివాసరావు, డిఎల్‌డివోలు సునీతశర్మ, రాజేష్, గనులశాఖ ఏజీ కొండారెడ్డి పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

## గోపీచంద్ మాళవికలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశీస్సులు

**పెనమలూరు మార్చి5, ప్రభాతవార్త :** రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పెనమలూరు మండలం కానూరులోని తోటకూర వెంకట విజయకుమార్ నివాసంలో గురువారం జరిగిన వివాహవేడుకల్లో పాల్గొని నూతన వధూవరులైన తోటకూర గోపీచంద్, మాళవికలను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి వారికి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏలూరురేంజ్ ఐజి అశోక్‌కుమార్ నేతృత్వంలో పోలీసుబందోబస్తు ఏర్పాట్లు చేసారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రివర్యులు కింజరపు రామ్మోహననాయుడు, జిల్లాకలెక్టర్ డీకె బాలాజీ, ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు, సంయుక్త కలెక్టర్ ఎం.నవీన్, అదనపు ఎస్పీ సత్యనారాయణ, పెనమలూరు ఎమ్మెల్యే బోడేప్రసాద్, కైకలూరు శాశనసభ్యులు కామినేనిశ్రీనివాస్, డిఎంహెచ్‌వో యుగంధర్, ఉయ్యూరు ఇంఛార్జ్ ఆర్డీవో శ్రీదేవి, డిఎస్పీ శ్రీనివాసరావు, ఆహారతనిఖీ అధికారి గోపాలకృష్ణ, తహశీల్దారు శివకుమార్‌రాజు తదితర అధికారులు పాల్గొన్నారు.



## చంద్రగూడెం జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని ఎన్ఎంఎంఎస్‌కు ఎంపిక

**మైలవరం, మార్చి 5, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా, మైలవరం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చంద్రగూడెంలో 8వ తరగతి చదువుతున్న తెనాలి భానుశ్రీ నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ (ఎన్ఎంఎంఎస్)కు ఎంపికైంది. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జి.శివపార్వతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిభ గల ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల ఉన్నత విద్యను ప్రోత్సహించేందుకు ఈ స్కాలర్‌షిప్‌ను అందిస్తున్నదని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ప్రతి సంవత్సరం రూ.12,000/- చొప్పున ఆర్థిక సహాయం అందుతుందని పేర్కొన్నారు. పట్టుదల, కృషి మరియు చక్కటి ప్రణాళిక ఉంటే విద్యార్థులు ఎవరైనా ఇలాంటి విజయాలను సాధించవచ్చని ఆమె విద్యార్థులకు సూచించారు. అనంతరం భానుశ్రీకి పుష్పగుచ్ఛం అందించిప్రధానోపాధ్యాయురాలు మరియు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్. గాంధీ, టి. సుమిత్రాదేవి, బి. సూర్య, జి. రాజ్యలక్ష్మి, టి. రమాదేవి, జి. రామకృష్ణ, వి.హర్ష నందిని పాల్గొన్నారు.



## సీనియర్ సిటిజన్ మోసం బారిన పడకుండా అడ్డుకున్న హెచ్‌డీఎఫ్‌సీ

**విజయవాడ, మార్చి 5, ప్రభాతవార్త :** డిజిటల్ అరెస్ట్ స్కామ్ వంచకుని చేతిలో మోసపోకుండా విజయవాడ బ్రాంచ్‌కు చెందిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి రూ. 60 లక్షలు కోల్పోకుండా కస్టమర్‌ను రక్షించారు. కస్టమర్ తనకు వచ్చిన వీడియో కాల్ గురించి కస్టమర్ బ్యాంకు సిబ్బందికి వివరిస్తూ బ్యాంకులో ఖాతాలో వున్న ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను ముందస్తుగా క్లోజ్ చేయాలని, ఆర్‌టీజీఎస్ ద్వారా నగదు తమకు బదిలీ చేయాలని ఫోన్ వచ్చిందని తెలపారు. మోసగాళ్లు పోలీసు అధికారుల వేషధారణలో, కల్పిత అరెస్ట్ వారెంట్‌ను చూపించారని చెప్పడంతో బ్రాంచ్ సిబ్బంది దీనిని సైబర్ మోసంగా అనుమానించి వెంటనే తగు చర్యలు తీసుకుని ఆయన సైబర్ మోసానికి గురి కాకుండా కాపాడారని హెచ్‌డిఎఫ్‌సి అధికారులు తెలిపారు.

### ఒబెన్ ఎలెక్ట్రిక్ ఉగాది స్పెషల్ ఆఫర్

**విజయవాడ, మార్చి 5, ప్రభాతవార్త :** ఉగాది సంబరాలను జరుపుకోవడానికి మార్చి నెలాఖరు వరకు ప్రత్యేక తగ్గింపుతో పండుగ ధరకు ఆర్ఓఆర్ఆర్ ఇజడ్ మోటార్ సైకిల్ అందిస్తున్నట్లు ఒబెన్ ఎలెక్ట్రిక్ ప్రతినిధులు తెలిపారు. అర్థవంతమైన పొదుపుతో అధునాతన సాంకేతికత, చక్కనైన, అధిక పనితీరు తో ఈ మోటార్‌సైకిల్ వుంటుందన్నారు.

## వైభవోపేతంగా...

## శ్రీ వేణుగోపాలస్వామి పవళింపు సేవ

**గంపలగూడెం, మార్చి 5, ప్రభాతవార్త:** ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం నెమలి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి పవళింపు సేవ వైభవోపేతంగా జరిగింది. నెమలి శ్రీవేణుగోపాల స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు స్వామివారి



పవళింపు సేవతో గురువారం ముగిసాయి. వేణుగోపాలుని సుప్రభాత సేవ, ప్రాతఃకాల అర్చనలతో పాటు శ్రీ స్వామి అమ్మవార్ల ధ్రువమూర్తులకు అభిషేకం నిర్వహించారు. పుష్పయాగం, ద్వాదశ ప్రదక్షణల అనంతరం అర్చక స్వాములు బ్రహ్మోత్సవాల్లో చివరి అంకమైన పవళింపు సేవ కన్నుల పండువగా నిర్వహించారు. దేవస్థానం చైర్మన్ కావూరి శశిరేఖ, సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి శ్రీమతి నేల సంధ్యల పర్యవేక్షణలో శ్రీ వేణుగోపాల స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిసాయి. ధర్మకర్తల మండలి సభ్యులు ఎం సుహాసిని, కే కొండలరావు, కె చిన్నికృష్ణ, బి చెన్నమ్మ, జి వెంకటరమణ, ఎం వెంకటేశ్వరరావు, కే పూర్ణచంద్రరావు, ఎం రామకృష్ణ పాల్గొన్నారు. ఉప ప్రధాన అర్చకులు తిరునఘరి గోపాలచార్యులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మొగల్రాజపురంలో ఆసుస్ ఇండియా

**విజయవాడ, మార్చి 5, ప్రభాతవార్త :** ఆసుస్ ఇండియా సంస్థ విజయవాడ మొగల్రాజపురంలో స్టోర్‌ను



ప్రారంభించింది. తెలుగు రాష్ట్రాల్లో ఇది ఆసుస్‌కు 18వ స్టోర్ అని తెలిపింది. 350 చ. అడుగుల విస్తీర్ణంలో వున్న ఈ స్టోర్లో ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ హార్డ్‌వేర్, వివోబుక్, జెన్‌బుక్, రిపబ్లిక్ ఆఫ్ గేమర్స్ (ఆర్వోజి) ల్యాప్‌టాప్స్, గేమింగ్ డెస్క్‌టాప్స్, ఆల్‌ఇన్‌వన్ డెస్క్‌టాప్స్, ఉపకరణాల వంటి ఆసుస్ ఫ్లాగ్‌షిప్ ఉత్పత్తులతో సహ అందించబోతోందన్నామని ఆసుస్ ఇండియా నేషనల్ సేల్స్ మేనేజర్ జిగ్నేష్ బశవర్, వైస్ ప్రెసిడెంట్ ఆర్నాల్డ్ సు పేర్కొన్నారు.

# మహా కుంభాభిషేకానికి సర్వం సిద్ధం : కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్, మార్చి 5, ప్రభాతవార్త:** మహా కుంభాభిషేకం కార్యక్రమానికి విజయవాడ నగరపాలక సంస్థ తరపు నుండి ఏర్పాటు చేసే త్రాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, పారిశుధ్య నిర్వహణకు పక్కా ప్రణాళికతో సిబ్బంది సర్వం సిద్ధం అని కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహా కుంభాభిషేకం కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా 5 వాటర్ స్టాక్ పాయింట్లతో, 44 వాటర్ పాయింట్లలలో 12 లక్షల వాటర్ బాటిళ్ళు, 44 పాయింట్‌లలో 750 పారిశుధ్య కార్మికులతో, 7 ప్రాంతాల్లో 100 తాత్కాలిక మరుగుదొడ్లు, 24 గంటలు ప్రతి వాటర్ పాయింట్‌లలో సెక్రటరీ సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రతి నిత్యం భక్తులకు త్రాగునీటిలో ఎటువంటి అసౌకర్యాలు కల్గకుండా వెంటనే స్టాక్ పాయింట్ల నుండి త్రాగునీరు తీసుకొచ్చేటట్లు ఏర్పాటు చేసే విధంగా కమాండ్ కంట్రోల్ రూం సహాయంతో 24 గంటలు మూడు షిఫ్టులలో పనిచేసే సచివాలయం సిబ్బందిని ఏర్పాటు చేశామని అన్నారు. శుక్రవారం శనివారం ఆదివారం జరిగే మహా కుంభాభిషేకం కార్యక్రమంలో ఉదయం 6 గంటల నుండి విధులు నిర్వహించేందుకు గురువారం సాయంత్రం సిబ్బందికి ఏ ప్రాంతంలో డ్యూటీ వేశారో, ఆ ప్రాంతాన్ని చూసుకొని రేపొద్దున ఎటువంటి ఇబ్బంది లేకుండా వెంటనే వీధి లోకి హాజరుకావాలని, అధికారులు మరి సిబ్బందిని పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు చూసుకోవాలని ఆదేశించారు.



## ఈనెల 14న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**నందగామ, మార్చి 5, ప్రభాతవార్త:** ఈ నెల 14వ తేదీన జరిగే లోక్ అదాలత్ ప్రతి ఒక్క కాక్షిదారులు సద్వినియోగపరుచుకోవాలని నందిగామ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ రియాజ్ పేర్కొన్నారు. గురువారం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ ప్రాంగణంలో ఉదయం 10 గంటలకు న్యాయవాదులను, కక్షిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ నెల 14 వ తేదీ శనివారం జరగబోయే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేసి సత్వరం కేసులలో పరిష్కరించుకోవాల్సి నదిగా ఆయన తెలియజేశారు. సివిల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, భార్యాభర్తలకు సంబంధించిన కేసులు, మొదలైన కేసులో ఇరువర్గాల కక్షిదారులు న్యావాదుల సమక్షంలో రాజీ చేసుకుంటే, ఈ రాజీ పత్రానికి అప్పీల్ ఉండదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంద్రు బాబు విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి అద్దంకి మణిబాబు, ట్రెజరర్ మాడుగుల స్టాలిన్ బాబు, సీనియర్ కౌన్సిల్ మెంబర్స్ చావలి సాంబశివరావు, వి.సత్యనారాయణమూర్తి, ఎగ్జిక్యూటివ్ నెంబర్స్ వేల్పుల కిషోర్, దారెల్లి అరుణ్‌కుమార్, సీనియర్ న్యాయవాదులు కన్నెగంటి జీవ రత్నం, గోపు శ్రావణ్ కుమార్, మట్ట ప్రసాద్, పెసరమెల్లి సురేష్, బలుసుపాటి సురేష్, కొమ్మినేని మౌళేశ్వరరావు, నారపోగు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప సేవ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో పలు ఉచిత సేవా కార్యక్రమాలు

**నందిగామ మార్చి 5, ప్రభాతవార్త:** శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి వారి జన్మదినం పురస్కరించుకొని నందిగామ అయ్యప్ప సేవా



సంఘ సభ్యుల ఆధ్వర్యంలో పలు ఉచిత సేవా కార్యక్రమాలు గురువారం నిర్వహించారు. అయ్యప్ప సేవా సంఘం అధ్యక్షుడు కొప్పు రమేష్ సంఘ సభ్యులతో కలిసి అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నందగామ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి చైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు, మున్సిపల్ ఛైర్ పర్సన్ మండపేట కృష్ణ కుమారి, ఆసుపత్రి వైద్యులతో కలిసి రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేపట్టారు. మధ్యాహ్నం గాంధీ సెంటర్లో పేదలకు బాటసారులకు అన్నదానం కార్యక్రమం ప్రముఖ కార్డియాలజిస్ట్ కొంకి మల్ల లీలా ప్రసాద్ ప్రారంభించారు. నందిగామ కొత్త బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులకు దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ సేవా సంఘం అధ్యక్షుడు కొప్పు రమేష్ సభ్యులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప సేవా సంఘం అధ్యక్షుడు కొప్పురమేష్ మాట్లాడుతూ సంఘ సభ్యుల సహకారంతో సమాజంలో బడుగు బలహీన వర్గాలకు పలు ఉచిత సేవా కార్యక్రమాలతో పాటు ప్రతి సంవత్సరం బస్టాండ్లో చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రయాణికులకు మంచినీరుతో పాటు మధ్యాహ్న సమయంలో మజ్జిగ శీతల పానయాలు అందజేస్తున్నట్లు తెలిపారు.

## ఇంటిపన్నును వెంటనే వసూళ్లు చేయాలి

**నందిగామ మార్చి 5, ప్రభాతవార్త:** నందిగామ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్.వి.యస్, ప్రసాదరావు వారు నందిగామ మండల పరిధిలోని అంబారుపేట గ్రామములో కమీషనర్, పిఆర్ మరియు ఆర్‌డి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు శ్రీయుత ముఖ్యకార్యనిర్వాహణాధికారి, జిల్లా ప్రజా పరిషత్, కృష్ణా, మచిలీపట్నం వారి ఆదేశాలను అనుసరించి పంచాయతీ కార్యదర్శులు నిర్వహిస్తున్న డోర్ టు డోర్ హౌస్ టాక్స్ కలెక్షన్ కార్యక్రమంలో పాల్గొని ఫీల్డ్ వెరిఫికేషన్ నిర్వహించడం జరిగినది. కమీషనర్ పిఆర్‌మరియు ఆర్‌డి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు నిర్దేశించిన రోజు వారి టార్గెట్ ను ఎటువంటి నిర్లక్ష్య ధోరణి చూపకుండా అందరూ సమయ పాలన పాటించి తప్పనిసరిగా వెంటనే పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.



# భక్తుల సౌకర్యార్థం పార్కింగ్ ప్రదేశాల ఏర్పాటు

**విజయవాడ కార్పొరేషన్, మార్చి 5, ప్రభాతవార్త :** నేటి నుండి మూడు రోజుల పాటు విజయవాడ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి దేవాలయంలో జరిగే కుంభాభిషేకం కార్యక్రమం సందర్భంగా వివిధ ప్రదేశాలలో భక్తుల సౌకర్యార్థం పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేసినట్లు సిపి రాజశేఖరబాబు తెలిపారు. ఆయన ఆదేశాల మేరకు ట్రాఫిక్ డిసిపి షిరీన్ బేగం సూచనలతో వన్ ట్రాఫిక్ ఎసిపి రామచంద్రరావు స్వీయ పర్యవేక్షణలో మహా కుంభాభిషేకానికి వచ్చే వాహనదారుల కోసం ప్రత్యేకంగా పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేసామని ఆయన తెలిపారు. దూర ప్రాతాల నుండి వచ్చే వివిధ రకాలైన కార్లు, బస్సులు, ట్రాన్స్ పోర్టు వాహనదారులు, అమ్మవారి గుడికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు పార్కింగ్ ఏర్పాట్లు చేసినట్లు ఆయన వెల్లడించారు.

పిసిఆర్ వైపు నుండి వచ్చే వాహనాలకు కాళేశ్వరరావు మార్కెట్ సెల్లార్ పార్కింగ్, గాంధీజీ మున్సిపల్ హైస్కూలు వద్ద పార్కింగ్, సీతమ్మ వారి పాదాల వద్ద విఎంసి పార్కింగ్ ఏర్పాటు చేసినట్లు వీటిని వాహనదారులు ఉపయోగించుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

హైదరాబాద్, గొల్లపూడి వైపు నుండి వచ్చే వాహనాలు పున్నమి ఘాట్ గ్రౌండ్, బబ్బూరి గ్రౌండ్, టీటిడి వారి ఖాళీ స్థలం, వెంకటేశ్వర ఫౌండ్రీ వద్ద గల ఖాళీ స్థలం, లోటస్ అపార్ట్‌మెంట్ వద్ద గల ఖాళీ స్థలంలను పార్కింగ్ స్థలాలుగా నిర్ణయించామన్నారు. కావున ఇటువైపు నుండి వచ్చే వాహనలు పైన తెలిపిన పార్కింగ్ స్థలాల్లో పార్కింగ్ చేసి, సాధారణ భక్తులకు ట్రాఫిక్ అంతరాయం కల్గించకుండా అమ్మవారి దేవాలయానికి రావల్సిందిగా ఆయన కోరారు.

# ఆరోగ్యం పై అవగాహన

**యడ్లపాడు, మార్చి 5, ప్రభాతవార్త :** జిల్లాలోని గ్రామీణ ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ కృతిక శుక్లా గత నెల ప్రారంభించిన స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని కార్యక్రమం ఈ



నెల మొదటి గురువారం యడ్లపాడు పరిధిలోని అన్ని పంచాయతీలలో కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రెసిడెంట్ లు, ప్రజా ప్రతినిధులు ,పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్య, విద్య, మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగులు గ్రామీణ ఆరోగ్యాన్ని మెరుగు పరిచేందుకు వారు చేస్తున్న పనుల గురించి వివరించారు. గత నెలలో జరిగిన మీటింగ్ లోని సలహాలు, సూచనలు, ఫిర్యాదుల యొక్క పురోగతిని చర్చించారు. ఆరోగ్యాన్ని మెరుగు పరిచేందుకు తోడ్పడే సలహాలు, సూచనలు గురించి చర్చించారు. వైద్య ఆరోగ్యశాఖ వారు ప్రస్తుతం అత్యధికంగా ఉన్న బీపీ, షుగర్ వ్యాధులు కారణాలు, లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వృద్ధాప్యంలో వచ్చే సమస్యలు, వాటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించే ప్యాంప్లెట్లను మీటింగ్ కి వచ్చిన ప్రజలకు పంచారు. అలాగే గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ కు ముఖ్య కారణమైన హ్యూమన్ పాపిల్లోమా వైరస్ ఇన్ఫెక్షన్ నిరోధక టీకా గురించి వివరించారు. గత నెల 28 వ తేదీన ప్రధాన మంత్రి గారిచే హెచ్పివి టీకా కార్యక్రమం ప్రారంభించారు. ఈ టీకా 14 సంవత్సరాలు నిండి 15 వ సంవత్సరం జరుగుతున్న బాలికలు అందరికి వేస్తారు. మన మండలంలో టీకా అందుబాటులోకి రాగానే టీకాలు వేయడం మొదలు పెడతామని చెప్పారు. మొదటి మూడు నెలలు ఈ టీకా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాత్రమే లభిస్తుంది. ఆ తర్వాత సాధారణ రోగ నిరోధక టీకాలతో పాటు ప్రతి బుధ, శని వారాలలో వేస్తారు. మహిళా శిశు సంక్షేమ శాఖ వారు గర్భవతులకు, బాలింతలకు, పసి పిల్లలకు వారు ఇస్తున్న ఆహారం గురించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. జొన్నల యొక్క పోషక విలువలు, వాటి ఉపయోగాలు, జొన్నలతో తయారు చేసుకునే వివిధ వంటకాల గురించి వివరించారు. త్రాగు నీటి శుభ్రత, వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత గురించి, పారిశుద్య కార్యక్రమాల గురించి, మన శరీరం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన ప్రమాదకరమైన వ్యాధుల నుంచి మనల్ని మనం కాపాడుకోవచ్చు అని పంచాయతీ శాఖ వారు తెలిపారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు అందుతున్న రోజువారీ ఆహారం గురించి, పాఠశాల విద్యార్థుల ఆరోగ్య స్థితి గురించి, విద్యార్థులకు ఇస్తున్న వసతుల గురించి విద్యా శాఖ వారు వివరించారు. కార్యక్రమంలో గ్రామంలో ఆరోగ్యం మెరుగు పడడానికి కావాల్సిన సూచనలు, సలహాలు ప్రజల నుంచి తీసుకున్నారు. అలాగే వచ్చే నెల మొదటి గురువారం అయిన 2వ తేదీన మరలా ఈ మీటింగ్ జరుగుతుందని తెలిపారు.

# పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

## మండల విద్యాశాఖాధికారులు

**పొన్నూరు, మార్చి 5,ప్రభాతవార్త:** ఈ నెల 16వ తేదీన నుంచి నిర్వహించనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖాధికారులు దూపం రాజు, కొల్లి విజయభాస్కర్ చెప్పారు.



మండల, పట్టణ పరిధిలోని పరీక్షా కేంద్రాలను గురువారం అధికారులు సందర్శించి అక్కడ ఏర్పాట్లను పరిశీలించారు. గాలి, వెలుతురు, త్రాగునీరు, ఫ్యాన్లు, బల్లలు తదితర వసతులు ఉన్నాయా..?లేదా..?అనే విషయాలను పరిశీలించారు. విద్యార్థులకు తగ్గట్లుగా ఏర్పాట్లు ఏ మేరకు ఉన్నాయో చూశారు. ఆయా పరీక్షా కేంద్రాల ప్రధానోపాధ్యాయులతో మాట్లాడి వసతులకు సంబంధించిన పలు సూచనలు చేశారు. మండల, పట్టణ పరిధిలో ఏడు పరీక్షా కేంద్రాలు ఉన్నట్లు చెప్పారు. ఏడు పరీక్షా కేంద్రాల ద్వారా 1,225మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు చెప్పారు. మండల పరిధిలోని చింతలపూడి జిల్లా పరిషత్ హైస్కూల్లో-140 మంది, పచ్చలతాడిపర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో-145, నిడుబ్రోలు జిల్లా పరిషత్ హైస్కూల్లో-280, ఐదవ వార్డు కొండముది రోడ్డులని మునిసిపల్ ఉన్నత పాఠశాలలో-100, నిడుబ్రోలు ఎపి హైస్కూల్లో-200, పట్టణపరిధి జీబీసీరోడ్డులోని వివేకా స్కూల్లో-180మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు వారు చెప్పారు. నిడుబ్రోలు 5వ వార్డు హైస్కూల్లో జరుగుతున్న ప్రీ ఫైనల్ పరీక్షలను వారు పరిశీలించారు.

# కమిటీల ఏర్పాటు త్వరితగతిన పూర్తి చేయాలి

## వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ



**పొన్నూరు, మార్చి 5,ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల కమిటీల ఏర్పాటును త్వరితగతిన పూర్తి చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ కోరారు. స్థానిక నాయకులు అంబటి మురళీకృష్ణతో గురువారం భేటి అయ్యారు. ఈ సందర్భంగా పట్టణ వార్డుల్లోని పార్టీ అనుబంధ కమిటీలను త్వరితగతిన పూర్తి చేసి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. వార్డుల్లోని ముఖ్యనాయకులు, వార్డుల అధ్యక్షులుగా ఎన్నుకోబడినటువంటి నూతన వార్డు కమిటీ సభ్యులు, ముఖయనాయకులు అందరూ కలిసి కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. పూర్తి వివరాలను పార్టీ అధిష్ఠానానికి పంపించి అందుకు సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, ఐడీ కార్డులు ఇవ్వడం, తదితర కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పార్టీని పూర్తిస్థాయిలో బలోపేతం చేసే దిశగా నాయకులు, కార్యకర్తలు అడుగులు వేయాలని కోరారు. అంబటిని కలిసినవారిలో ముస్లీం మైనార్టీ నియోజకవర్గ నాయకుడు షేక్ నాజర్, రాష్ట్ర ఎస్సీ సెల్ మాజీ కార్యదర్శి దక్కుమళ్ళ రవి, నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జి గౌస్ తదితరులున్నారు.

# కూటమి ప్రభుత్వ ఏర్పాటులో జనసేన పార్టీయే కీలకం

## మాజీ ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

**పొన్నూరు, మార్చి 5,ప్రభాతవార్త:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ ఏర్పాటులో జనసేన పార్టీయే కీలకంగా వ్యవహరించిందని మాజీ ఎమ్మెల్యే



కిలారి వెంకట రోశయ్య అన్నారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం సభ్యత్వ నమోదులో పాల్గొన్నారు. ఆయన కూడా స్వయంగా పొన్నూరు నుంచి సభ్యత్వాన్ని తీసుకున్నారు. ఆయనతోపాటు మరో సుమారు 50మంది ఉద్యమి సభ్యత్వాన్ని తీసుకున్నారు. ఫిబ్రవరి 26వ తేదీ నుంచి ఈ నెల 10వ తేదీ వరకు జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుందన్నారు. ఇప్పటికే జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ రాష్ట్రంలోని 25పార్లమెంట్ నియోజకవర్గాలకు పార్టీ సభ్యత్వాన్ని పూర్తిస్తాయిలో విజయవంతం చేసేందుకు ఇన్‌చార్జిలను నియమించడం జరిగిందన్నారు. గతంలో కంటే ఈసారి పార్టీ సభ్యత్వాలను తీసుకొనేందుకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ముందుకు వస్తున్నారన్నారు. జనసేన వీర సైనికులు, వీర మహిళలు పెద్ద ఎత్తున సభ్యత్వాలను చేపడుతున్నారన్నారు. జనసేన పార్టీని మరింత బలోపేతం చేసేందుకు పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నారన్నారు. అరకు, ఎస్టీ ప్రాంతాలను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. అయితే పవన్ కళ్యాణ్ మాత్రం ఆయా ప్రాంతాల్లో రోడ్లు, కాలువలు, ఇతర మౌళిక వసతులను ప్రాధాన్యతా క్రమంలో సమకూరుస్తూ ఆయా ప్రాంత ప్రజల మెప్పు పొందుతున్నారు. రాష్ట్రంలో జనసేన పార్టీయే క్రియాశీలకంగా వ్యహరించే పరిస్థితులున్నాయన్నారు. పవన్ కళ్యాణ్ తన సొంత నిధులు రూ.16కోట్లు 16వందల మంది రైతులకు చేయూతగా ఇవ్వడం జరిగిందన్నారు. ప్రాణ్యంలో రూ.50లక్షల నిధులతో ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణం చేపట్టి అక్కడి ప్రజలకు రక్షిత మంచినీటిని అందించడం జరిగిందన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి నిధులు రాబట్టడంలో కూడా పవన్ కళ్యాణ్ కీలకంగా వ్యవహరించారన్నారు. కేంద్రం నుంచి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు, జలజీవన్ మిషన్ నిధులు, ఇతర నిధులను పెద్ద ఎత్తున రాష్ట్రానికి వస్తున్నాయంటే అది ఒక్క పవన్ కళ్యాణ్ వల్ల మాత్రమేనన్నారు. రానున్న రోజుల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి జనసేన పార్టీని బలోపేతం చేస్తామన్నారు. రాష్ట్రంలో ఎక్కువ మంది పవన్ కళ్యాణ్ వైపు చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కోటా శ్రీనివాసరావు, జనసేన పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి వల్లంశెట్టి శ్రీధర్, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు షేక్ కరిముల్లా, నాగిశెట్టి సుబ్బారావు, మండల ఉపాధ్యక్షుడు యక్కటి రామయ్య, న్యూస్ ఎనలిస్ట్ సోమరౌతు వీరశేఖరరావు, యరసాని నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# పారా లీగల్ వాలంటీర్ల ఎంపికకు దరఖాస్తు చేసుకోండి

## మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్‌పర్సన్ జి.రుక్మిణి

**పొన్నూరు, మార్చి 5,ప్రభాతవార్త:** సామాన్య ప్రజలకు, న్యాయ సేవల సంస్థలకు మధ్య అంతరాన్ని పూడ్చేందుకు మధ్యవర్తులుగా వ్యవహరించేందుకు పారా లీగల్ వాలంటీర్లను ఎంపిక చేస్తున్నట్లు మండల న్యాయ సేవాధికారి సంస్థ ఛైర్‌పర్సన్ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జి.రుక్మిణి చెప్పారు. ఎంపిక చేసిన వారికి చట్టాలు, న్యాయ వ్యవస్థపై శిక్షణ ద్వారా అవగా హన కల్పిస్తామన్నారు. పార్టీల మధ్య, సాధారణ వివాదాలను మూలం వద్దనే పరిష్కరించుకోవడానికి న్యాయ సేవాధికార సంస్థ/ఏడిఆర్ కేంద్రాలకు వెళ్ళే వారి ఇబ్బందులను సమయాన్ని ఆదా చేసేందుకు కూడా శిక్షణ ఇస్తారన్నారు. పారా లీగల్ వాలంటీర్ల సహాయంతో మూలం వద్ద పరిష్కరించలేని వివాదమైతే అటువంటి పార్టీలను ఎడిఆర్ కేంద్రాలకు తీసుకురావచ్చన్నారు.పారా లీగల్ వాలంటీర్ల నియమకానికి ఉపాధ్యాయులు (విశ్రాంత ఉపాధ్యాయులతో సహా), రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు, సీనియర్ సిటిజన్లు, ఎంఎస్‌డబ్ల్యూ విద్యార్థులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్యులు, విద్యార్థులు, లా విద్యార్థులు అర్హులని చెప్పారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ, గుంటూరు వారు ఏర్పాటు చేసిన కమిటీ వ్యక్తిగత ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక ప్రక్రియ జరుగుతుందన్నారు. వచ్చిన దరఖాస్తులను బట్టి షార్ట్ లిస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.



అర్హులైన అభ్యర్థులు తమ పూర్తి వివరాలను మెయిల్ ఐడీ, ఫోన్ నెంబర్‌తో కలిగిన బయోడేటా, ఇటీవల ఫోటోగ్రాఫ్, మెట్రిక్యులేషన్ కాపీని, కులధృవీకరణ పత్రం కాపీని మండల న్యాయ సేవాధికార సంస్థ, పొన్నూరు కార్యాలయంలో పోస్టు ద్వారా, వ్యక్తిగతంగా, ఫైలింగ్ బాక్సు ద్వారా ఈ నెల 10వ తేదీ లోపు అందజేయాలని ఛైర్‌పర్సన్ రుక్మిణి కోరారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు పెన్నిధి

**వట్టిచెరుకూరు, మార్చి 5, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు పెన్నిదని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మర్రి సాంబశివరావు అన్నారు. మండల పరిధిలో వివిధ గ్రామాల్లో కదలలేని స్థితిలోఉన్న రోగులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు గురువారం పార్టీ అధ్యక్షుల చేతుల



మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధుల చెక్కులు అందిస్తున్నట్లు చెప్పారు. ప్రజల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ పథకం ఆసరాగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ వివిధ వైద్యశాలలో చికిత్స పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 11 మందికి రూ.10,75,600 లు ఆర్థిక సహాయాన్ని అందించినట్లు వివరించారు. కష్టకాలంలో ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ ద్వారా అందిన సహాయం తమకు ఎంతో ఉపయోగపడిందని రోగులు,వారి బంధువులు ఆనందం వ్యక్తం చేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ అందించడంలో సహకరించిన మండల పార్టీ అధ్యక్షులు మర్రి సాంబశివరావుకు, స్థానిక ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులకు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ నేపథ్యంలో వట్టిచెరుకూరుకు చెందిన లక్ష్మి సోమేపల్లి లక్ష్మికి రూ. 46,200లు, కొత్తపల్లి రోజా కుమారికి రూ.1,20,000 లు, వింజనంపాడు గ్రామానికి చెందిన షేక్ దావుద్ కు రూ 36,084లు, మాదల శకుంతల కు రూ,4,07,643లు, డోరేటి సాంబశివరావుకు రూ. 60వేలు, సోపాడు గ్రామానికి చెందిన చావలి రవికుమార్ కు రూ.63,865 లు, లేమల్లెపాడు గ్రామానికి చెందిన మాదల రమేష్ బాబుకు రూ.42,295లు, ముట్లూరు గ్రామానికి చెందిన అయినంపూడి రవికి రూ.20,721 లు, గారపాడు గ్రామానికి చెందిన మనవ శివమల్లేశ్వరికి రూ.81,333 లు, కొర్నెపాడు గ్రామానికి చెందిన రామినేని అమ్మమ్మ రూ.50,700లు చెక్కులను మండల పార్టీ అధ్యక్షులు స్థానిక టిడిపి నేతలతో కలిసి బాధితులకు అందజేశారు. కార్యక్రమంలో పత్తిపాడు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నార్నె బాబు, వట్టిచెరుకూరు గ్రామ పార్టీ అధ్యక్షులు ఏదుపాటి శివయ్య, ఎంపిటిసి సభ్యులు భీమనేని కోటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షులు చిరుమామిళ్ల నరసింహారావు, సొసైటీ మాజీ అధ్యక్షులు కొత్తపల్లి తిరుపతిరావు, సొపాడు మాజీ సర్పంచ్ తాటి అంకమ్మరావు, ముట్లూరు ఎంపిటిసి సభ్యులు గోగినేని కళ్యాణ్ చక్రవర్తి, లేమల్లెపాడు సొసైటీ అధ్యక్షులు పాతూరి కృష్ణారావు, తదితర కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కెఎల్‌యులో ఘనంగా సురభి - 2026 రాగా సంగీత పోటీలు

**తాడేపల్లి,మార్చి 5,ప్రభాతవార్త :** కెఎల్ యూనివర్సిటీలో నిర్వహిస్తున్న జాతీయస్థాయి సాంస్కృతిక ఉత్సవం సురభి--2026లో భాగంగా రాగా సంగీత పోటీలను ఘనంగా నిర్వహించారు.ఈ పోటీల్లో దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాటిల్ ఆఫ్ బ్యాండ్స్,వాయిస్ ఆఫ్ రాగా,ఇన్‌మెన్ట్రుల్ అనే మూడు విభాగాల్లో పోటీలు నిర్వహించారు.ప్రతి విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులు ప్రధానం చేశారు.పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు తమ సంగీత ప్రతిభను అద్భుతంగా ప్రదర్శించగా కార్యక్రమం ఎంతో ఉత్సాహభరితంగా సాగింది.సంగీత ప్రేమికులకు ఇది ఒక ప్రత్యేకమైన అనుభూతిని అందించింది. కార్యక్రమానికి యూనీ గ్లోబల్ కన్సల్టెన్సీ ప్రధాన స్పాన్సర్‌గా వ్యవహరించింది.వారి సహకారంతో ఈ పోటీలు విజయవంతంగా నిర్వహించారు.రాగా సంగీత పోటీలు సురభి-2026లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, విద్యార్థుల ప్రతిభను వెలికితీసే వేదికగా నిలిచాయి.వాయిస్ ఆఫ్ రాగా పోటీల్లో ప్రథమ బహుమతిని విఐటికి చెందిన డి.గోపి సాత్విక్ సాయి,ద్వితీయ బహుమతి కెఎల్‌యు కు చెందిన ఎస్.సాత్విక్,సిద్దార్థ అకాడమీకి చెందిన ఎన్.జ్ఞానశివకీర్తన తృతీయ బహుమతి ని సొంతం చేసుకున్నారు.ఇంకా పలువురు బహుమతులను సాధించినట్లు సురభి--2026కన్వీనర్ పి.సాయి విజయ్ తెలిపారు.విజేతలను వర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధి వర్మ,ప్రొ విసిలు డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్,డాక్టర్ ఎన్.వెంకట్‌రామ్,డాక్టర్ కె.రాజశేఖరరావు,రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు,సురభి-2026చైర్మన్ డాక్టర్ కెఆర్‌ఎస్ ప్రసాద్ తదితరులు అభినందించారు.



# దేవతా ప్రతిష్టా మహోత్సవం

**చిలకలూరిపేట,మార్చి 5, ప్రభాతవార్త :** మండలంలోని కావూరు గ్రామంలో ఉన్న శ్రీ రుద్రాణి సమేత శ్రీ రుద్ర కోటేశ్వర స్వామి వారి దేవస్థానంలో నూతన శివాలయ పరివార దేవతా ప్రతిష్టా మహోత్సవంలో ప్రతిష్ఠామూర్తులు విఘ్నేశ్వరుడు, రుద్ర కోటేశ్వరుడు, రుద్రాణి అమ్మవారు,



వీరభద్రుడు, శ్రీ చక్రం, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నందీశ్వరుడు, ఆదిత్యాది నవగ్రహములు, జీవద్వజము, కీర్తి ధ్వజము, బలిపీఠము, అయ్యప్ప స్వామి, కుమారస్వామి, శ్రీ మేధా దక్షిణామూర్తి, కోష్ఠ దేవతలు మరియు శిఖర ప్రతిష్ఠా మహోత్సవం ఘనంగా జరుగుచుండగా ఆలయ కమిటీ వారి ప్రత్యేక ఆహ్వానం మేరకు ఈ ప్రతిష్టా మహోత్సవంలో సతీసమేతంగా పాల్గొని స్వామివారిని సేవించి మహదాశీర్వచనము పొంది తీర్థప్రసాదాలు స్వీకరించిన శాసనమండలి సభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ గారు శ్రీమతి లలితమ్మ ఈ సందర్భంగా కావూరు గ్రామ పెద్దలు, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు మర్రి రాజశేఖర్ దంపతులకు ఘన స్వాగతం పలికారు.

# సభ్యత్వ నమోదుకు విశేష స్పందన

**చిలకలూరిపేట, మార్చి 5, ప్రభాతవార్త :** జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి చిలకలూరిపేట నియోజకవర్గంలో విశేష స్పందన కనిపిస్తుందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. పెంటేల బాలాజీ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో జనసైనికులు విస్తృత స్థాయిలో పర్యటిస్తున్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి పార్టీ సిద్ధాంతాలను వివరిస్తూ, సభ్యత్వ నమోదు ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేస్తున్నారు. గురు వారం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న సభ్యత్వ నమోదు ప్రక్రియను బాలాజీ స్వయంగా పర్యవేక్షించారు. కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ, క్షేత్ర స్థాయిలో ఎదురవుతున్న అంశాలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా బాలాజి మాట్లాడుతూ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై పార్టీలో చేరటానికి యువత, మహిళలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. జనసేన సిద్ధాంతాలకు ప్రజల నీరాజనం గతంలో ఎన్నడూ లేని విధంగా సామాన్య ప్రజలు సైతం జనసేన సభ్యత్వం తీసుకోవడానికి ఆసక్తి చూపుతున్నారని, ఇది రాబోయే మార్పుకు సంకేతమని బాలాజి ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని యువత పార్టీకి వెన్నెముకలా నిలుస్తున్నారని, పవన్ కళ్యాణ్ రాజకీయ జవాబు దారీతనం పట్ల వారు ఎంతో విశ్వాసంతో ఉన్నారని వెల్లడించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ సభ్యత్వ నమోదును పకడ్బందీగా నిర్వహిస్తున్నామని, ఇప్పటికే వెయ్యికి పైగా సభ్యత్వాలు పూర్తి



చేశామని, నియోజకవర్గం మొత్తంగా 4000 పైగా పూర్తి చేసారని నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సకాలంలో పూర్తి చేస్తామని తెలిపారు.ఎండను సైతం లెక్కచేయకుండా గ్రామగ్రామాన తిరుగుతూ సభ్యత్వ నమోదు చేస్తున్న జనసైనికులను, వీర మహిళలను ఆయన అభినందించారు. జనసేన పార్టీ క్రియశీల సభ్యత్వం పొందిన వారికి పార్టీ తరపున లభించే భరోసా, బీమా సౌకర్యాల గురించి కూడా ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు, భారీ సంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు.

# నారాయణలో స్టూడెంట్ ఎల్ఇడి కాన్ఫరెన్స్

**చిలకలూరిపేట, మార్చి 5, ప్రభాతవార్త :** నారాయణ స్కూల్ బ్రాంచ్ నందు స్టూడెంట్ ఎల్ఇడి కాన్ఫరెన్స్ ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ను ప్రోత్సాహకాలు అందజేశారు. ఏలిది కార్యక్రమంలో ప్రతి విద్యార్థి తమ ప్రాజెక్టులను అసైన్ మెంట్లు మోడల్స్ మరియు



నాలుగు రోజుల పాటు విద్యార్థులు వారి ప్రాముఖ్యతను, అభ్యస ప్రగతిని తల్లిదండ్రులు ముందోంచి, ఆత్మ విశ్వాసం తో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అదితి గా పల్నాడు జిల్లా తిబిలీ శ్రీ లక్ష్మణ్ రెడ్డి, డ్రిపీ గౌసియా హాజరై విద్యార్థులు ను అభినందించారు.ఈ కార్యక్రమానికి నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ శేషగిరిరావు అధ్యక్షత వహించి, ఏలిది ప్రాముఖ్యతను వివరించారు.అలాగే వైస్ ప్రిన్సిపాల్ నాగవర్ధని పాల్గొని వివిధ క్రియేటివ్ వర్క్ ను స్వయంగా వివరించి తల్లిదండ్రులు కు తన అభ్యస స్థాయిని తెలియజేసారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు లో ఆత్మవిశ్వాసం కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు నాయకత్వ లక్షణాలు మెరుగుపడతాయని తల్లిదండ్రులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.

# వేద స్కూల్ డైరెక్టర్ పెర్సీ స్వరూప మృతి

**చిలకలూరిపేట,మార్చి 5, ప్రభాతవార్త :** స్థానిక పోలిరెడ్డి పాలెం లో ఉన్నటువంటి వేద స్కూల్ డైరెక్టర్ గారైన శ్రీగిరి పెర్సీస్వరూప ఈరోజు ఉదయం 11 గంటలకు అస్వస్థకు గురై పరలోక గమనమునకు ఆశీర్వదించబడినది.ఇంటర్నేషనల్ స్కూల్ అయినా ఏ ఎం జి అధినేత వ్యవస్థాపకులు అయినా స్వర్గీయ జాన్ డేవిడ్ అయ్యగారి కుమార్తె అయిన శ్రీ గిరి పెర్సీస్వరూప తమ తండ్రి యొక్క ఆదర్శ భావాలతో నెలకొల్పబడిన సంస్థ వేద స్కూల్ ,ఇప్పటివరకు మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలిచి పేద విద్యార్థులకు పెన్నిధిగా అనేకమంది విద్యార్థులకు మార్గదర్శకముగా వారి అభ్యున్నతకు పాటుపడిన సంస్థ వేద. ఆమె యొక్క మానసిక పుత్రికే వేద స్కూలు అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. విద్యార్థి యొక్క భవిష్యత్తును తీర్చిదిద్దడంలో వారు చూపిన చొరవ విద్య ప్రణాళికలు ,అలుపెరుగని మనిషిగా దీక్ష దక్షతకు ఆమెకు ఆమే సాటి.విద్యార్థులకు ఉన్నతమైనటువంటి ఉద్యోగాలను పొందుటకు పెద్దపీట వేసిన సంస్థ వేద .వారి పరలోక గమనము విద్యార్థులందరికీ తీరని మనస్థాపానికి గురిచేసింది .ఈ సందర్భంగా పాఠశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ సత్యదీప్తి శామ్యూల్ ప్రగాఢ సంతాపమును తెలియజేశారు. అలాగే పాఠశాల ఆపరేషన్ డైరెక్టర్ జోసెఫ్ వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ప్రిన్సిపాల్ డానియల్ డైరెక్టర్ అకాల మరణం ఎంతో మనస్థాపానికి గురి చేసిందని, వారి ఆశయాలు అనుగుణంగా నడుచుకోవడమే మన యొక్క తక్షణ కర్తవ్యం అని అటువంటి మంచి మనిషికి తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. పాఠశాల ఉపశాఖాధిపతులు శ్రీలక్ష్మి తదితర ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది తమ ప్రగాఢ సానుభూతిని సంతాపమును తెలియజేశారు. విద్యార్థులు అందరూ ఒక నిమిషం మోనం పాటించి నివాళులర్పించారు .



## సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు

# ఫోన్లు అందజేత

**చిలకలూరిపేట,మార్చి 5, ప్రభాతవార్త :** సెల్ ఫోన్లు వినియోగించే వారు జాగ్రత్తలు పాటించాలని చిలకలూరిపేట రూరల్ ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపారు. బుధవారం చిలకలూరిపేట రూరల్ ప్రాంతాలలో సెల్ ఫోన్లు పోగొట్టుకున్న 10 మంది బాధితులకు ఫోన్ల ను అందజేశారు. బస్టాండ్ , రద్దీ ప్రాంతాలలో సెల్ ఫోన్ వినియోగదారులు జాగ్రత్తలు పాటించాలన్నారు. వినియోగదారుల యొక్క ఫోన్లు పోయినచో వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తే, టెక్నాలజీని వాడి ఫోన్ లను రికవరీ చేస్తామన్నారు.



# నాదస్వర మాంత్రికుడు షేక్ సుభాని మృతి

**చిలకలూరిపేట,మార్చి 5, ప్రభాతవార్త :** నాద బ్రహ్మ షేక్ సుభాని కేవలం ఒక కళాకారుడు మాత్రమే కాదు, ఒక గొప్ప సంప్రదాయానికి వారసుడు. ఆయన తన భార్య షేక్ కాలేషాబీ తో కలిసి జంటగా నాదస్వరాన్ని వాయిస్తూ దేశ విదేశాల్లో వేల ప్రదర్శనలు ఇచ్చారు. సంగీత వారసత్వం: గుంటూరు జిల్లాకు చెందిన సుభాని గారు చిన్నతనం నుంచే నాదస్వరం పట్ల మక్కువ పెంచుకున్నారు. చిలకలూరిపేటకు చెందిన ప్రసిద్ధ నాదస్వర విద్వాంసుల కుటుంబంలో ఆయన జన్మించారు. అరుదైన జంట: భార్యాభర్తలు ఇద్దరూ కలిసి నాదస్వరం వాయించడం ఈ దంపతుల ప్రత్యేకత.



వీరు అందించిన రాగమాలికలు, కీర్తనలు శ్రోతలను మంత్రముగ్ధులను చేసేవి. తిరుమల ఆస్థాన విద్వాంసులు: తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన విద్వాంసులుగా వీరు సుదీర్ఘకాలం సేవలందించారు. శ్రీవారి సేవలో తమ నాదస్వర గానాన్ని వినిపించే భాగ్యం వీరికి దక్కింది. పురస్కారాలు: వీరి ప్రతిభకు గుర్తింపుగా కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డుతో పాటు ఎన్నో గౌరవ పురస్కారాలు లభించాయి. ముఖ్యంగా ఖినాదబ్రహ్మఖి అనే బిరుదు ఆయన పేరులో భాగమైపోయింది. సుభాని గారు కర్నాటక సంగీతంలోని లోతుపాతులను నాదస్వరంపై పలికించడంలో సిద్ధహస్తులు. మతాలకు అతీతంగా, సంగీతమే ప్రాణంగా బతికిన ఆయన జీవితం నేటి తరం కళాకారులకు స్ఫూర్తిదాయకం. ఆయన మరణం నాదస్వర విద్వాంసుల లోకంలో ఒక శకాన్ని ముగించింది. సంగీతానికి భాష, మతం లేదని తన నాదస్వరంతో నిరూపించిన గొప్ప కళాకారుడు షేక్ సుభాని. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని డాక్టర్ కందిమల్ల సాంబశివరావు, ఈనాడు ప్రసాద్ లు తెలిపారు.

# టెన్త్ విద్యార్థులకు అట్టలు పంపిణీ

**చిలకలూరిపేట,మార్చి 5, ప్రభాతవార్త :** రోటరీ క్లబ్ ఆఫ్ పండరీపురం ఆధ్వర్యంలో చిలకలూరిపేట మండలం కావూరు గ్రామంలో జడ్పీ హైస్కూల్ నందు పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు రొటేరియన్ భూలక్ష్మి ఆర్థిక సహాయంతో విద్యార్థిని విద్యార్థులకు త్వరలో జరుగుతున్న పదవ తరగతి పబ్లిక్ ఎగ్జామ్ కు అవసరమైన రైటింగ్ పాడు పెన్ను పెన్సిల్ జామెంట్రీ బాక్స్ లతో తదితర పరీక్షలు అవసరమైన మోనిక వసతులను సుమారు 50 మంది విద్యార్థి విద్యార్థులకు అందజేశారు ఈ కార్యక్రమానికి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రసాదు అధ్యక్షులు వహించగా రోటరీ క్లబ్ పండరీపురం అధ్యక్షులు బోన వెంకటేశ్వర్లు అసిస్టెంట్ పోలిశెట్టి రాఘవయ్య సింగారావు మోహన్ రాజు ధూళిపాళ్ల శ్రీకాంత్ తదితర రొటేరియన్ లు మరియు అధ్యాపకేత్ర సిబ్బంది అధ్యాపక సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు



# పల్నాడు జిల్లా వార్త





## పెర్సీ స్వరూపా శ్రీగిరి మృతికి మర్రి రాజశేఖర్ సంతాపం

**చిలకలూరిపేట, ప్రభాతవార్త:** ఏఎంజీ ఇంటర్నేషనల్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ జాన్ డేవిడ్ కుమార్తె, వేద స్కూల్ డైరెక్టర్ శ్రీమతి పెర్సీ స్వరూపా శ్రీగిరి (డాలీ పాప) గత రాత్రి స్వర్గస్తులైనారు. ఈ



విషయం తెలుసుకొని పట్టణంలోని విశ్వనాథ్ సెంటర్‌లో గల నిరీక్షణ హోమ్‌లో ఆమె పార్థివ దేహాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ దుఃఖ సమయంలో ధైర్యంగా ఉండాలని కోరుతూ తమ ప్రగాఢ సానుభూతి మరియు సంతాపాన్ని తెలియజేసిన శాసనమండలి సభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ ఈ సందర్భంగా, తాను శాసన సభ్యునిగా ఉన్న సమయంలో పట్టణంలోని రోడ్డు ఆక్రమణల్లో నివసిస్తున్న పేదలకు ప్రభుత్వం ద్వారా నివేశన స్థలాలు మంజూరు చేయించి గృహ నిర్మాణం చేపట్టినప్పుడు (నరసరావుపేట రోడ్డులోని వైయస్సార్ కాలనీ) పేదవారి గృహ నిర్మాణానికి మీసాయం కావాలని అడిగిన తన అభ్యర్థన మేరకు ప్రతి ఇంటికి రూ.15,000 చొప్పున వందలాది గృహాలకు తమ సేవాసంస్థ ద్వారా ఆర్థిక సహాయం అందజేసి తన తండ్రి లాగానే పేదల పక్షపాతిగా నిలిచిన గొప్ప మనిషి అని శ్రీమతి పెర్సీ స్వరూపా సేవలను మర్రి రాజశేఖర్ వారి కుటుంబ సభ్యులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో వారివెంట గేరా లింకన్, సుభాని ,భక్షు మేస్త్రి గారు, గ్రంధి ఆంజనేయులు, ప్రతిపాటి విజయ్ తదితరులున్నారు.

## చిలకలూరిపేటలో పారిశుధ్యంపై కమిషనర్ సీరియస్

**చిలకలూరిపేట, మార్చి 5, ప్రభాతవార్త:** పట్టణంలో పారిశుధ్య పరిస్థితి మెరుగుపడాలని, విధుల్లో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే సహించేది



లేదని మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు స్పష్టం చేశారు. పట్టణ పారిశుధ్యంపై వచ్చిన వార్తలకు తక్షణమే స్పందించిన ఆయన, క్షేత్రస్థాయిలో పరిస్థితులను సమీక్షించారు. పట్టణంలోని ప్రధాన కాలవల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను, చెత్తను తక్షణమే తొలగించాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్లను కమిషనర్ ఆదేశించారు. మురుగు నీరు సాఫీగా వెళ్లేలా చూడాలని, ఎక్కడా వ్యర్థాలు పేరుకుపోకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. శానిటేషన్ ఇన్స్పెక్టర్లు సచివాలయ కార్యదర్శులు, మేస్త్రీలతో సమీ క్షమున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ సెక్రటరీలు మరియు మేస్త్రీలతో కమిషనర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలన్నారు. పారిశుధ్య పనులు సక్రమంగా జరుగుతున్నాయో లేదో వార్డుల వారీగా తనిఖీలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. కమిషనర్ నిర్ణయంపై హర్షం సమస్యపై తక్షణమే స్పందించి, పారిశుధ్య సిబ్బందిని పరుగులు పెట్టించిన కమిషనర్ పి. శ్రీహరి బాబు తీరుపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పట్టణ అభివృద్ధికి, ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ ఆయన తీసుకుంటున్న చర్యలకు కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎం చంద్రబాబు నాయకత్వంలో గ్రామీణ అభివృద్ధికి పెద్ద పేట

**నకరికల్లు మార్చి 5, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు సౌరయ్య అన్నారు. గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పైన ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు సంబంధించి మౌలిక వసతులు కల్పించే బాధ్యతను ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ముఖ్యంగా త్రాగునీటికి సంబంధించి ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా, మరియు ముఖ్యంగా వేసవికాలంలో ప్రజలకు త్రాగునీరు అందించేందుకు ప్రత్యేక పథకాలను అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు. అన్ని గ్రామాలకు జల జీవన్ పథకం తో సురక్షి త నీరు అందుతుందన్నారు. ఆరోగ్యకరమైన గ్రామాల కొరకు మ్యాజిక్ డ్రైన్ల నిర్మాణం ఎంతో దోహదపడుతుందని తెలియజేశారు. గ్రామాలకు సంబంధించి రవాణా వ్యవస్థను మెరుగుపరిచేందుకు కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి నూతన రోడ్ల నిర్మాణాన్ని చేపట్టడంతో పాటు రహదారుల మరమ్మతులను నిర్వహిస్తున్నట్లు వివరించారు. 202627 ఏడాది ఆర్థిక బడ్జెట్లో నాలుగు వేల కోట్ల బడ్జెట్ ను కేటాయించడం



గ్రామీణ అభివృద్ధి పైన మౌలిక వసతు ల పైన ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని నిరూపిస్తుంది అన్నారు. గత వైయస్సార్సీపి ప్రభుత్వం పూర్తిగా గ్రామీణ వ్యవస్థను చిన్నభిన్నం చేసిందని విమర్శించారు. అదేవిధంగా బడ్జెట్ సమావేశాల్లో తిరుమల తిరుపతి వెంకటేశ్వరుని లడ్డు ప్రసాదం పై వైయస్సార్సీపి తీరు దారుణంగా ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న లక్షల మంది భక్తుల మనోభావాలతో ఆడుకోవడం దారుణం అన్నారు. జరుగుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలకు మోకాళ్ళడ్డే పద్ధతులు వైఎస్ఆర్సిపి మానుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు సౌరయ్య హితవు పలికారు.

## తిరునాళ్ళ భక్తులకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ

**బొల్లాపల్లి,మార్చి5,ప్రభాతవార్త:** మండలంలోని ముటుకుల గ్రామం సంతాన వేణుగోపాలస్వామి తిరుణాళ్ళ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ సభ్యులు స్వామివారి



ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. తిరునాళ్ళ భక్తులకు యేరువ బ్రహ్మయ్య,హుస్సేనయ్య కుటుంబ సభ్యులు సహకారంతో ఏర్పాటు చేసిన మజ్జిగ,పులిహోర,దద్దోజనం స్టాల్స్ నందు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు యేరువ వెంకటనారాయణ,కోశాధికారి పొత్తూరి నవీన్,సుధాకర్,మాజీ అసిస్టెంట్ గవర్నర్ ఆలా శ్రీనివాసరావు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సెల్ఫ్ డిఫెన్స్ పై విద్యార్థినిలకు 2టౌన్ పోలీసుల శిక్షణ

**నరసరావుపేట క్రైమ్, మార్చి 5ప్రభాతవార్త :** నరసరావుపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ పి ప్రభాకర్, ఎస్సై బియస్సాల ఆధ్వర్యంలో బుధవారం స్థానిక పిఎన్సి అండ్ కేఆర్ కళాశాలలో విద్యార్థినిలకు సెల్ఫ్ డిఫెన్స్ పై శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ ప్రభాకర్,ఎస్ఐ యస్సాలు విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు. చదువుకునే బాలికలు భయపడవద్దని, ధైర్యంగా సమాజంలో నడుచుకోవాలని సూచించారు. సెల్ఫ్ డిఫెన్స్ మెలకువలను తెలుసుకోవడం ద్వారా ఆత్మవిశ్వాసం బాలికల్లో పెరుగుతుందని పేర్కొన్నారు. కళాశాలలకు వచ్చే సందర్భంలోనూ, విద్యాసంస్థల్లో చదువుకునే సమయాలలోనూ ఎవరైనా అభ్యంతరంగా ప్రవర్తిస్తే ధైర్యంగా ఎదురు తిరగాలన్నారు. భౌతిక దాడులకు పాల్పడితే వారిని ఎదుర్కొనేందుకు



తీసుకోవలసిన జాగ్రత్తలు, మెలుకువలు తెలియజేశారు. పాఠశాల స్థాయి నుంచే కరాటే వంటి వాటితో పాటు క్రీడల్లో రాణించేందుకు తగిన శిక్షణ తో అభ్యాసం చేయాలన్నారు. ఆపద సమయాలలో పోలీసులకు నిమిషాలలో సమాచారం అందించే యాప్ లను గురించి వారు తెలియజేశారు. సోషల్ మీడియా పరిచయాల పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఎవరైనా మానసికంగా ఇబ్బంది పెడితే, ప్రేమ పేరుతో వేధిస్తే పోలీసులకు సమాచారం తెలిపి తగిన భద్రతా, రక్షణ పొందవచ్చు అన్నారు. సమాచారం ఇచ్చిన వారి కుటుంబ వివరాలను పోలీసులు బయటికి వెల్లడించారని తెలిపారు. సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణా కార్యక్రమంలో సీఐ ప్రభాకర్,ఎస్ఐ యస్సాలతో పాటు కోచ్ లు, కళాశాల అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా న్యాయ స్థానాల్లో పబ్లిక్ ప్రాసిక్యూటర్ల నియామకాల్లో అవకతవకలు

**చిలకలూరిపేట, మార్చి 5, ప్రభాతవార్త:** గడచిన 2019 నుండి 2024 సంవత్సర మధ్య కాలం లో జిల్లా న్యాయస్థానాల్లో పబ్లిక్ ప్రాసిక్యూటర్ల నియామకాలు చట్ట విరుద్ధంగా చేయడం జరిగింది . రెగ్యులర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ని అపాయింట్ చేయడం కోసం క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ లో ప్రొసీజర్ ఉంది ఆ ప్రొసీజర్ ప్రకారం రెగ్యులర్గా ఒక పబ్లిక్ ప్రాసిక్యూటర్ని అపాయింట్ చేసిన తర్వాత మరలా అదే కోర్టులో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అని చెప్పి ఈ యొక్క ప్రొసీజర్ కు విరుద్ధంగా పొలిటికల్ ఇన్ఫ్లుయెన్సెస్ తోటి వాళ్లకి ఒక ఉద్యోగం కల్పించాలా పొలిటిక ల్‌గా వారికున్న ఒత్తిడిని తగ్గించుకోవడం కోసం ఈ ప్లీడర్ ని కూడా ఏదో రకంగా మనం ఆ కోర్టులో పబ్లిక్



ప్రాసిక్యూటర్ని చేయాలని ఉద్దేశంతోటి ఆ కోర్టులోనే డేకాయిట్ కేసులు వాదించడానికి ఒక ప్లీడర్, రాబరీ కేసులు వారించడానికి ఒక ప్లీడర్, రేప్ కేసులు వారించడానికి ఒక ప్లీడర్ ఈ రకంగా రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కోర్టులలో రెగ్యులర్ పబ్లిక్ ప్రాసిక్యులేటర్ కి జీతాలు ఇచ్చారు ఇలా స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు కూడా జీతాలు ఇచ్చారు. ఇవన్నీ కూడా

**శాసనమండలి లో ప్రశ్నోత్తరాల సమయంలో శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్**

నిబంధనలకు విరుద్ధంగా అపాయింట్ చేయడం జరిగింది. మరి ఈ రకంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్లని ఎవరైతే అపాయింట్ చేశారో వారి పైన ఏమి చర్య తీసుకున్నారు వారికి ఇచ్చిన జీతభత్యాలు నిబంధనకు విరుద్ధంగా ఇచ్చారు కాబట్టి మరి వారి దగ్గర రికవరీకి ఏమి చర్యలు తీసుకున్నారు. అంతేకాకుండా గత ప్రభుత్వ హయాంలో అడిషనల్ అడ్వకేట్ జనరల్ గా పనిచేసినటువంటి వ్యక్తి వచ్చి కింద కోర్టులో కూడా ప్రభుత్వం తరఫున ఆయన వాదించి మరి ఆయన సేవల్ని ఇక్కడ వినియోగించాడు మరి ఆ సేవలను ఆయన ఉచితంగానే వినియోగించాడా, ఉచితంగానే సేవలందించాడా ఆ సేవలకు కూడా డబ్బులు ఏమైనా తీసుకున్నాడా. ఏసీబీ కేసుల్లో ఆయన గతంలో వాదించడం జరిగింది. అడిషనల్ అడ్వకేట్ జనరల్ వచ్చి వాదించడానికి ఇక్కడ కోర్టులో ఉన్న పబ్లిక్ ప్రాసిక్టరు ఏమయ్యాడు. ఇక్కడ పనిచేస్తున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్ కి జీతభత్యాలు ఇవ్వడం లేదా మరలా దీనికి తోడు ఆయనకు ఏదైనా డబ్బులు ఇచ్చి ఉంటే ఎంత ఇచ్చారు. ఇవన్నీ కూడా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆ కోర్టులో ఉన్నప్పుడు నిబంధనలకు విరుద్ధంగా వీరందరినీ అపాయింట్ చేసి వీళ్ళందరికీ కూడా డబ్బులు ఇవ్వాల్సిన అవసరం ఎందుకు వచ్చిందో తెలియజేయాలని గౌరవ మంత్రి గారిని కోరిన శాసనమండలి సభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్..

## నరసరావుపేట ఆయిల్ మిల్లుల పై అధికారుల దాడులు

### తనిఖీలతో మూతబడిన ఆయిల్ మిల్లులు

**నరసరావుపేట క్రైమ్, మార్చి 5 ప్రభాతవార్త :** నరసరావుపేట ఆయిల్ మిల్లులలో ప్రభుత్వ అధికారులు సంయుక్త దాడులను నిర్వహించారు. గురువారం విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్, ఆహార తనిఖీ శాఖ





అధికారులు సంయుక్తంగా ఈ దాడుల్లో పాల్గొన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా ఎన్ఫోర్స్మెంట్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. బరంపేట లోని వాహిని ఎడిబుల్ ఆయిల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ తో పాటు, పట్టణ పరిసర ప్రాంతాల్లోని పలు ఆయిల్ మిల్లల్లో తనిఖీలు కొనసాగాయి. ఫుడ్ సేఫ్టీ అధికారి శ్రీకాంత్, విజిలెన్స్ అధికారులు ఈ సందర్భంగా మాట్లాడుతూ వా హిని ఆయిల్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ మిల్లులోలూస్ ఆయిల్ కు సంబంధించి 8 వేల లీటర్ల కెపాసిటీ ఉన్న ట్యాంకర్లలో 1800 లీటర్ల లూజ్ ఆయిల్ నిల్వ ఉంచారని తెలిపారు. బ్రాండెడ్ ఆయిల్ తో పాటు, ప్యాకింగ్ ఆయిల్ నిల్వలు ఉన్నాయన్నారు. వీటికి సంబంధించి శాంపిల్స్ తీసుకోవడం జరిగిందన్నారు. హైదరాబాదులోని ఫుడ్ సేఫ్టీ ల్యాబ్ కు శాంపిల్స్ పంపించడం జరుగుతుందని, అక్కడి నుండి వివరాలు రాగానే తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆయిల్ కల్తీలకు సంబంధించి సమాచారాన్ని అధికారులకు అందించాలన్నారు. తూనికలు కొలతల శాఖ అధికారులు త మతో పాటు తనిఖీలలో పాల్గొనాల్సి ఉందని, సత్తనపల్లిలో శాఖపరమైన కార్యక్రమానికి వెళ్లారని తెలిపారు. భవిష్యత్తులోనూ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్, ఫుడ్ సేఫ్టీ, తూనికలు కొలతల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో అకస్మిక దాడులు కొనసాగుతాయని తెలియజేశారు.

## పది పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలి : యాగంటి

మాచర్ల, మార్చి 5 ప్రభాతవార్త: పది పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని టీడీపీ సీనియర్ నాయకులు యాగంటి మల్లికార్జునరావు అన్నారు. స్థానిక శ్రీచైతన్య టెక్నో స్కూల్లో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ జీవితంలో ఎదగడానికి మొట్టమొదటి బీజం పడేది స్కూల్లోనే అన్నారు. విద్యార్థులందరూ జీవితంలో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. దేశం పట్ల గౌరవం, తల్లిదండ్రుల మీద ప్రేమానురాగాలు పెంపొందించుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్ష సామగ్రిని తన సొంత ఖర్చులతో అందించారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు తిక్కా కొండలు, బొట్టు కోటేశ్వరరావు, దుర్భాకుల ప్రసాద్, బ్రహ్మయ్య, ప్రిన్సిపల్ అయ్యపురెడ్డి హరిణి, డీన్ అనిల్‌కుమార్, ఇన్‌ఛార్జి శివ, టీచర్లు చెన్నకేశవులు, లక్ష్మీనారాయణ, ముక్కంటి, చంద్రశేఖర్, అరుణ, నసీమ, మనోజ్‌కుమార్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## మద్యం దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

**ఈపూరు,మార్చి5,ప్రభాతవార్త:** ఈపూరు ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మద్యం దుకాణాలను అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. మద్యం సీసాలను ఏపీబీసీఎల్‌టిపిలతో వెరిఫై చేసి పరిశీలించారు. రొంపిచర్ల మండలం ఆరెపల్లి లోని శ్రీలక్ష్మి వైన్స్,ఈపూరు మండలం ఆరెపల్లి ముప్పాళ్ల లోని సెవెన్ హిల్స్ వైన్స్,కొండ్రముట్లలోని వీరాంజనేయ వైన్స్ వద్ద డెకొయ్ ఆపరేషన్లు చేశారు. మద్యం అమ్మకాలు ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా స్కాన్ చేసి విక్రయించేలా చూడడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ డి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాటు సారా,కల్తీ మద్యం,నకిలీ మద్యం,గంజాయి,కల్తీ కల్లు విక్రయాలు గురించి ఎలాంటి సమాచారం ఉన్నా ప్రజలు తమకు తెలియజేయాలన్నారు.ఎక్సైజ్ ఐ యాప్ ద్వారా సిబ్బందికి విధులు కేటాయించడం జరుగుతుందని పేర్కొన్నారు.



## సైన్స్‌వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు క్విజ్,చిత్రలేఖన పోటీలు

**నూజెండ్ల,మార్చి5,ప్రభాతవార్త:** జాతీయ సైన్స్ దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా మండలకేంద్రమైన నూజెండ్ల జెడ్పి హై స్కూల్ నందు మండల స్థాయిలో విద్యార్థులకు డ్రాయింగ్,క్విజ్,డిబేట్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. క్విజ్ నందు ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ పాఠశాల టీం,డిబేట్ నందు కావ్యశ్రీ,ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఎస్




ఉప్పలపాడు,చిత్రాలేఖనం నందు ఎంపిపిఎస్ రాముడుపాలెం తండా విద్యార్థిని ఎం.కళ్యాణిబాయి ప్రథమ స్థానంలో నిలిచారు. కార్యక్రమంలో ఎంఈవో వి.రవిచంద్ర,హెచ్ఎం శీదేవి,సైన్స్ కో ఆర్డినేటర్ అంజిరెడ్డి,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధి దేశానికి పునాది

**నరసరావుపేట,మార్చి 5, ప్రభాతవార్త :** మహిళల హక్కులు, సమానత్వం, సాధికారతపై అవగాహన పెంపొందించే ఉద్దేశంతో నిర్వహిస్తున్న మహిళా హక్కుల వారోత్సవాల సందర్భంగా పోస్టర్లను ఆవిష్కరించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కృతిక శుక్లా, జిల్లా ఎస్పీ కృష్ణారావు, జిల్లా డిఆర్డిఏ పిడి ఝాన్సీ రాణి తదితరులు అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా మహిళా హక్కుల వారోత్సవాలు పోస్టర్ ఆవిష్కరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం పురస్కరించుకుని నరసరావుపేట దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో మహిళా హక్కుల వారోత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమం సందర్భంగా పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లా మాట్లాడుతూ, మహిళలపై వివక్షను తొలగించి సమాన హక్కులు కల్పించడం సమాజ అభివృద్ధికి చాలా అవసరమని తెలిపారు. మహిళలు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, విద్య, ఉపాధి, ఆరోగ్యం వంటి అన్ని రంగాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ వారోత్సవాల సందర్భంగా గ్రామాలు, పట్టణాల్లో అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, చర్చా వేదికలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోస్టర్ల ద్వారా మహిళల హక్కులు, చట్ట పరిరక్షణలు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు వెల్లడించారు.ఈ పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో నరసరావుపేట డి.ఆర్.బి.సి. ఏరియా కోఆర్డినేటర్ తోకల సాంబయ్య, రాజుపాలెం మండలం ఏరియా కోఆర్డినేటర్ జి. కోటి రత్నం పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి డొక్కా జన్మదిన వేడుకలు

**గురజాల, మార్చి 5 ప్రభాతవార్త :** పట్టణంలోని మాచర్ల రోడ్డులో గల వీఎంఎఎస్ క్లబ్ ఆవరణలో డొక్కా మిత్ర మండలి ఆధ్వర్యాన గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డొక్కా మన ప్రాంతానికి చెందిన వారవడం గర్వపడాల్సిన విషయం అన్నారు. సామాన్య పేద కుటుంబం నుంచి వచ్చి మంత్రి స్థాయికి ఎదిగారన్నారు. గురజాల పట్టణానికి ఆర్డీవో కార్యాలయం రావడానికి డొక్కా ఎంతగానో కృషి చేశారన్నారు. ఎంత స్థాయికి వెళ్లినా ఒదిగి ఉండడం గొప్ప విషయం అన్నారు. అనంతరం కేక్ కట్ చేశ్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ బ్యాంకు చైర్మన్ పోటు నాగేశ్వరరావు, న్యాయవాది కత్తి చలమరాజు, జయనాన్‌కుమార్, గన్నేపల్లి శ్యామ్, తెడ్ల రామారావు, కనకం ఆదినారాయణదత్తు, కౌన్సిలర్లు చింతకాయల కళ్యాణ్, అనిల్‌కుమార్, జాన్ మాష్టర్, సీనియర్ రిపోర్టర్ కొత్తపల్లి శ్రీనివాసరావు, చిట్టిమాల ప్రసాదరావు, మిత్ర మండలి సభ్యులు పాల్గొన్నారు.




## ఫామ్ ఆయిల్ సాగు పై రైతులకు అవగాహన సదస్సు

**ఈపూరు,మార్చి5,ప్రభాతవార్త:** పామ్ ఆయిల్‌లో సమగ్ర పోషక యాజమాన్యం,సమగ్ర సస్యరక్షణ చర్యలపై రైతులకు శిక్షణ,అవగాహన సదస్సు మెలుకువలు మరియు యాజమాన్య పద్ధతులు గురించి వివరించి వాటిలో తీసుకోవాల్సిన సమగ్ర యాజమాన్యం సస్యరక్షణ చర్యలు



మండలంలోని ముప్పాళ్ళ గ్రామంలో షేక్ నబి రసూల్,ఉద్యాన అధికారి,నరసరావుపేట ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎం.రామ్మోహన్ రావు వైస్ ప్రెసిడెంట్,వ్యాల్యూ ఆయిల్ అండ్ గ్యాస్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కంపెనీ ద్వారా ఆయిల్ పామ్ గెలలు కొనుగులు కేంద్రాలును ఏర్పాటు చేసి కొనుగోలు చేస్తామని చెప్పారు. ఆయిల్ పామ్ పంట యొక్క తెలియజేశారు. ఉద్యాన అధికారి షేక్.నబి రసూల్ ఆయిల్ ఫాం సాగుపై అందిస్తున్న రాయితీ వివరాలు రైతులకు తెలిపారు. ఆయిల్ పామ్ మొక్కల ఖరీదుపై 100 రాయితీతో ఒక హెక్టార్‌కి చతురస్రాకర పద్ధతి లో 125 మొక్కలు ఇవ్వటం జరుగుతుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఆయిల్ పామ్ మొక్కలు కావలసిన రైతులు ఏరియా మేనేజర్ ఎం.నవీన్ ఫోన్ నెంబర్ 8712691619ను సంప్రదించాలన్నారు.

## పంటకోత ప్రయోగ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ గణాంకాధికారి వాసిరెడ్డి

**నకరికల్లు మార్చి 5 ప్రభాతవార్త :** నరసరావుపేట మండలంలోని జొన్నలగడ్డ గ్రామంలో గురువారం శనగ పంట కోత ప్రయోగ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వ గణాంకాధికారి వాసిరెడ్డి రాజశేఖర్ పర్యవేక్షించారు. పంట కోత ప్రయోగాలు దేశవ్యాప్తంగా జరుగుతాయని, పంట దిగుబడిని లెక్కించటానికి మరియు కేంద్ర ప్రభుత్వం యొక్క పంటల ఎగుమతి దిగుమతి యొక్క ప్రాధాన్యం తెలుసుకొనడానికి ఈ పంట కోత ప్రయోగాలు ఉపయోగపడతాయని వాసిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఇన్చార్జి మండల వ్యవసాయ అధికారి శివ లలిత, వ్యవసాయ విస్తరణ అధికారి కే. బ్రహ్మయ్య, గాలం వెంకటేశ్వర్లు, గ్రామ వ్యవసాయ సహాయకులు హసరాభి, రైతు కొరటాల వెంకటరామయ్య పాల్గొన్నారు.



# ప్రతి నెలా వైద్య పరీక్షలు చేయించుకోవాలి

**కొల్లిపర, మార్చి 5, ప్రభాతవార్త:** ఆరోగ్య రీత్యా బి.పి,షుగర్ వ్యాధిగ్రస్తులు జాగ్రత్తగా ఉంటూ ప్రతి నెలా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని మండల వైద్యాధికారి నీహ అన్నారు.గురువారం మండలంలోని దంతలూరులో వైద్యాధికారులు ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ క్యాంపును నిర్వహించారు.రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యాధికారులు తగిన సలహాలు, సూచనలిచ్చారు.ఈ సందర్భంగా డాక్టర్ నీహ మాట్లాడుతూ బి.పి,షుగర్ రోగులు తప్పని సరిగా వైద్యుల సలహాల మేరకు మందులను వినియోగించుకోవాలన్నారు.ముఖ్యంగా గర్భిణీలు ఆరోగ్య సూత్రాలను పాటించాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ కవిత,ఎఎన్ఎం రాజ్యం,డిఇవో బొమ్ము కోటిరెడ్డి,ఆశా కార్యకర్తలు విజయ,రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.



# సమతుల్య ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం

కొల్లిపర, మార్చి 5, ప్రభాతవార్త:సంపూర్ణ ఆరోగ్యం కోసం సమతుల్య ఆహారం తీసుకోవాలని సిడిపివో విజయగౌరి చెప్పారు.గురువారం కొల్లిపర స్త్రీశక్తి భవనంలో ఆహారం,పోషణ, ఆరోగ్యం, పారిశుధ్యంపై ఐసిడిఎస్ అధికారులు డ్వాక్రా మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా విజయగౌరి మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందిం చడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చ న్నారు. మహిళలు రక్తహీనత వంటి సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆమె సూచించారు. తృణ ధాన్యాలు, పప్పులు, పండ్లు, కూర గాయలు పుష్కలంగా తీసుకోవాల న్నారు.ఈ కార్యక్రమంలో ఎపిఎం రమాదేవి, సిసిలు విజయకుమార్, మధు, ప్రమీలారాణి, బుజ్జిబాబు, ఎంఎస్ఎ సీతామహాలక్ష్మి పాల్గొన్నారు.



# మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి : తహశీల్దార్ గోపాలకృష్ణ

**తెనాలి మున్సిపాలిటీ మార్చి5(ప్రభాతవార్త):** ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకొని మహిళలు అనిరంగాల్లో రాణించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెనాలి తాసిల్దార్ కెవి. గోపాలకృష్ణ అభిప్రాయం వ్యక్తం చేశారు.గురువారం ఏపీ ఎన్జీవో అసోసియేషన్ తెనాలి యూనిట్ అధ్యక్షులు వి.బిక్షాలు ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో తహసీల్దార్ కెవి. గోపాలకృష్ణ, మున్సిపల్ కమిషనర్ జె. రామ అప్పలనాయుడు ముఖ్య అతిథిదులుగా పాల్గొన్నారు.మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని తెనాలి మండలాధికారి అత్తోట దీప్తి, తెనాలి ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ టి. సౌభాగ్యవాణి ,ప్రముఖ ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ శారద,మానసిక వైద్యులు డాక్టర్ జ్యోతి పద్దం, ఎసిపి విజయవాణి లతో పాటు,వైద్య ఆరోగ్య శాఖలో ఈ ఏడాది పదవీకాలం ముగించుకోనున్న మహిళా ఉద్యోగినిలు టి.పద్మావతి,కె. అన్నపూర్ణమ్మ,బసవ కుమారిలను ఏపీ ఎన్జీ జీవో గుంటూరు జిల్లా ఉమెన్స్ కన్వీనర్ ఎం.విజయలక్ష్మి తెనాలి ఉమెన్ వింగ్ చైర్ పర్సన్ కె.రాజేశ్వరి,వైస్ ప్రెసిడెంట్ కె.ధనలక్ష్మి,లను ఉమెన్స్ వింగ్ జిల్లా కార్యవర్గ సభ్యులు సన్మానించారు.ప్రస్తుత పోటీ ప్రపంచంలో పురుషులతో పాటు స్త్రీలు అన్ని రంగాల్లో పోటీ పడుతున్నారని వక్తలు స్త్రీల ప్రాముఖ్యతను వివరించారు. మహిళలు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకొని మహిళలు అని రంగాల్లో రాణించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెనాలి తాసిల్దార్ గోపాలకృష్ణ,మున్సిపల్ కమిషనర్ జె.రామ అప్పలనాయుడు పేర్కొన్నారు.ఎపి ఎన్జీవోస్ తరపున మహిళా విభాగం నిరంతరం కృషి చేస్తుందని మహిళాదినోత్సవ వేడుకల్లో భాగంగా తమ ప్రాంత మహిళలను సన్మానించుకోవడం ఆనందంగా ఉందని తెనాలి అధ్యక్షులు బిక్షాలు ఆనందం వ్యక్తం చేశారు.తొలుత కస్తూరి, భువన ప్రదర్శించిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో కోశాధికారి పి.అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# అభినవ జాషువా నూతక్కి అబ్రహాం జయంతి నేడు

**తెనాలి టౌన్ మార్చి5(ప్రభాతవార్త):** "విస్వ శ్రేయః కావ్యం" అనే సూక్తికి నిదర్శనంగా కవిత్వం రాసిన కవిరేన్యుడు నూతక్కి అబ్రహాం.ఎంత కోయిల పాట వృధయయ్యెనో కదా/ చిక్కు చీకటి వన సీమలందు. అన్న మహా కవి జాషువా కవితా భావజాలానికి వారసునిగా సమాజంలో పేరుకు పోయిన కులమత వర్గ వర్ణ వివక్షల నివసించి,తన కవితా గళం తో సమాజాన్ని ప్రశ్నించారు కవినూతక్కి అబ్రహాం. గుంటూరు జిల్లా తెనాలి తాలూకా కొలకలూరు గ్రామంలో నూతక్కి దానియేలు కాటమ్మ దంపతులకు మార్చి 7 1923లో అబ్రహాం జన్మించారు. గుంటూరు ఆంధ్ర క్రైస్తవ కళాశాలలో ఎఫ్.ఏ అభ్యసించి,తనకు ఇష్టమైన ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి, మరోవైపు సాహితీ సేవలోనిమగ్న మయ్యారు. చిన్నతనం నుండి కవిత్వం రాయాలనే అభిలాష కలిగిన అబ్రహాంకు జాషువాగురుత్వం లభించింది.జాషువా ప్రోత్సహంతో పంచకావ్యాలు పఠియించి పద్య కావ్య రచనకు శ్రీకారం చుట్టారు. అబ్రహాం రాసిన కావ్యాలలో మత్కుణం కావ్యం అబ్రహాం ను ప్రసిద్ధ కవిగా నిలబెట్టింది. కులసర్పం కసరిన బుసలకు విషం చిమ్మబడిన వ్యాధిగ్రస్తుని వలె సమాజంలో జీవిస్తున్న పంచముడి ఆవేదనను అక్షరీకరించారు అబ్రహాం.నేనే కనిపించితినా దీనుండను/దిక్కు లేక దేహి అనుచున్ /కాణీ కష్టము గుడిచెడి /నా నెత్తురె నీకు తీపి నైవేద్యంబా?అంటూ సమాజంలో జరుగుతున్న దోపిడీ వ్యవస్థను సూటిగా ప్రశ్నించారు.మత్కుణం కావ్య ఇతివృత్తాన్ని నాటి పత్రికలు ప్రశంసించాయి.ప్రజాచైతన్య భరితమైన పద్య కావ్యాలతో పాటు పరిశోధనాత్మక దృష్టితో నూతక్కి అబ్రహాం రాసిన కుల వ్యవస్థ వచనగ్రంథం అత్యంత విలువైనది.తెలుగు భాషకు యాభై ఏళ్ల సేవచేసి జలరు హోక్షిపావురము పరిపూర్ణుడు బాలమిత్ర అక్షర జ్యోతి కుల వ్యవస్థవంటి 25 పద్య గద్య పరిశోధన కావ్యాలు రాసి మధురకవిగా కావ్య కళానిధిగా అభినవ జాషువాగా కవిసాహితీ ధృవతారగా కవి పండితులమన్ననలను అందుకున్న నూతక్కి అబ్రహాం.మహాకవి జాషువా ప్రియ శిష్యునిగా గుర్తింపు పొంది జీవిత చరమాంకం వరకు తెలుగు భాషకు సేవ చేసిన నూతక్కి అబ్రహాం రచనలు వెలుగు చూడలేదనే విషయం దురదృష్టకరం. ఇప్పటికైనా అబ్రహాం సాహిత్యాన్ని సమాజానికి అందించవలసిన బాధ్యత ప్రభుత్వ ప్రైవేటు స్వచ్ఛంద సేవా పై ఉంది.అబ్రహాం రచనలకు సముచిత గౌరవం కల్పించటమే తెలుగు జాతి ఆయనకు అందించే అసలైన నివాళి.

# పది విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత

**వట్టిచెరుకూరు, మార్చి 5, ప్రభాతవార్త :** ప్రత్తిపాడు నియోజకవర్గంలోని కాకుమాను, పెదనందిపాడు, ప్రత్తిపాడు, వట్టిచెరుకూరు మండలాల్లోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం 10వ తరగతి పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థినీ, విద్యార్థులకు పరీక్ష సామగ్రిని అందజేస్తున్నట్లు ఉప్పుటూరి చినరాములు సేవా ట్రస్ట్ అధినేత, పుల్లడిగుంట గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఉప్పుటూరి చినరాములు గురువారం తెలిపారు. మండలంలోని గారపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష సామగ్రిని అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పుటూరి చినరాములు, పాఠశాల హెచ్ఎం హనుమంతరావు మాట్లాడుతూ విద్యార్థికి పదవ తరగతి భవిష్యత్తును నిర్ణయిస్తుందన్నారు. పరీక్షలు వచ్చేలోగా ఉపాధ్యాయులు వెనుకబడిన పిల్లలను ముందుకు తీసుకువచ్చే బాధ్యత తీసుకోవాలన్నారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి జీవితంలో స్థిరపడేందుకు మార్గం సుగుమం చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు తామెప్పుడు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. విద్యార్థులు చదువును బలవంతంగా భావించకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని దిశానిర్దేశం చేశారు. విద్యార్థులు విద్యార్థి దశ నుండే ఒక లక్ష్యాన్ని నిర్ణయించుకుని ఆ లక్ష్యసాధనకు అనుగుణంగా ప్రణాళికలు రచించుకుని ముందుకు సాగాలని వివరించారు. గమ్యం చేరే సమయంలో వడిదుడుకులు సహజమని, ఆ ఒత్తిళ్లకు లోనవ్వకుండా తట్టుకుని ముందుకు సాగాలన్నారు. సమాజంలో తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని సూచించారు. మండలంలోని ఎనిమిది ఉన్నత పాఠశాలలు, ఒక ఎయిడెడ్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు పరీక్ష సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బేజీద్ ఖాన్, కె.సునీత, ఎ.సరిత కుమారి, ఆర్.పద్మావతి, పి. వేణుగోపాలరావు, పి.వెంకయ్య, ఎ.అహ్మద్, పాఠశాల ఎస్ఎంసి కమిటీ చైర్మన్, సభ్యులు, పాల్గొన్నారు.



# పాలపర్రులో 20 టన్నుల శనగల కొనుగోలు : ఏవో సుబ్రహ్మణ్యం

**పెదనందిపాడు మార్చి 5 (ప్రభాతవార్త)** పెదనందిపాడు మండలంలోని పాలపర్రు జిడిసిఎంఎస్ నుండి ఏ. పి మార్కుఫెడ్ ద్వారా గురువారం 20 టన్నుల రిబి 11 వెరైటీ శనగలను మండలం లోని అన్నవరం, పాలపర్రు, రాజుపాలెం గ్రామాలకు చెందిన 8 మంది రైతులు నుండి కొనుగోలు చేసి దుగ్గిరాల సెంట్రల్ వేర్ హౌసింగ్ గోడౌన్ పంపించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి సుబ్రహ్మణ్యం తెలిపారు. రైతులందరూ నాణ్యత ప్రమాణాలు కనుగుణంగా తేమ శాతం 14 మరియు మట్టి గడ్డలు లేకుండా చూసుకొని గ్రామంలోని రైతు సేవ కేంద్రాల వద్ద సీఎం యాప్ నందు రిజిస్ట్రేషన్ చేయించుకుని వచ్చినటువంటి షెడ్యూల్ ప్రకారం కేటాయించబడిన జి డి సి ఎం ఎస్ సెంటర్స్ లో అమ్ముకోవాలని తెలిపారు.పంట నమోదు ఆధారంగా ఒక రైతుకు ఒక రోజు 40 క్వింటాల్ వరకు కొనుగోలు చేస్తారని తెలియచేశారు. కనుక రైతులు ప్రభుత్వం నిర్దేశించిన కనీస మద్దతు ధర ఒక క్వింటాకి 5,875 రూపాయలుకి అమ్ముకోవాలని సుబ్రహ్మణ్యం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు మరియు జిడిసిఎంఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా సిబార్ డెంటల్ సైన్సెస్ వార్షికోత్సవ వేడుకలు

**గుంటూరు మార్చి 5 ప్రభాత వార్త ప్రతినిధి :** తక్కెళ్లపాడు లోని సిబార్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ లోని కన్సర్వేటివ్ డెంటిస్ట్రీ అండ్ ఎండోడాంటిక్స్ విభాగం స్థాపనకు 44 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా విద్యార్థులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పళ్ల నిర్మాణం, రూట్ కెనాల్ చికిత్స విధానాలు, దంత సంరక్షణ వంటి అంశాలపై రూపొందిం చిన చిత్రాలు, నమూనాలను ప్రదర్శించారు. విద్యార్థుల సృజనాత్మకతను ప్రతిబింబించే ఈ ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ , వైస్ డీన్ డాక్టర్ నగేష్ మాట్లాడుతూ దంత వైద్య విద్యలో నైపుణ్యం సాధించాలంటే సిద్ధాంతంతో పాటు ప్రాక్టికల్ అవగాహన కూడా ఎంతో ముఖ్యమని అన్నారు. విద్యార్థులు రూపొందించిన నమూనాలు వారి ప్రతిభను, అభిరుచిని స్పష్టంగా ప్రతిబింబిస్తున్నాయని తెలిపారు. విద్యార్థులు చేసిన కృషిని ఆయన ప్రత్యేకంగా అభినం దించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ్ చౌదరి, ఇతర సీని యర్ వైద్యులు, అధ్యా పకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు







## కమిషన్ల కోసం లారీలతో నల్ల మట్టిని తరలిస్తూ..

# ట్రాక్టర్ యజమానులపై ఆరోపణలు..?!

## ఎర్రబాలెం ట్రాక్టర్స్ అసోసియేషన్

**మంగళగిరి, మార్చి 5, ప్రభాతవార్త :** కమిషన్ల కోసం లారీలతో మట్టిని తరలిస్తూ ట్రాక్టర్ యజమానులపై, టిడిపి నేత ఆకుల ఉమామహేశ్వరరావు పై ధోనే సాంబశివరావు అనే రైతు ఆరోపణలు చేయడం ఎంత మాత్రం సమంజసం కాదని ఎర్రబాలెం ట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. నగరంలోని ఐబీఎన్ భవన్ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడారు. వృద్ధుడిపై రెచ్చిపోయిన మట్టి మాఫియా, టిడిపి నేతలు మళ్లీ వేధిస్తున్నారు అంటూ యర్రబాలెంకు చెందిన దోనే సాంబశివరావు మంత్రి లోకేష్‌కు లేఖ రాయడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. యర్రబాలెం ఎత్తిపోతల పథకం, చెరువు కమిటీ ప్రతినిధిగా పనిచేసిన కాలంలో దోనే సాంబశివరావు అనేక అక్రమాలకు పాల్పడినట్లు వారు ఆరోపించారు. బయట నుంచి లారీలను రప్పించి తన కమిషన్ల కోసం రాజధాని మట్టిని అక్రమంగా రవాణా చేస్తూ.... ట్రాక్టర్ యజమానులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. అదేమని అడిగితే ట్రాక్టర్స్ యజమానులనే దుర్భాషలాడడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. తామంతా రాజధాని ప్రాంతానికి చెందిన రైతులు మేనని, తాము కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపుమేరకు తమ పంట పొలాలను సైతం ల్యాండ్ పూలింగ్ కు ఇచ్చామని గుర్తు చేశారు. రాజధాని నిర్మాణానికి పంట పొలాలను ఇవ్వడంతో తమకు వ్యవసాయ పనులు లేక ఉపాధి కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో అధికారుల అనుమతితో సిఆర్డిఏ పరిధిలో నల్లమట్టిని ట్రాక్టర్లతో స్థానిక ప్రజల అవసరాలకు రవాణా చేస్తూ ఉపాధి పొందుతున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో గ్రామానికి చెందిన దోనే సాంబశివరావు తమపై బురద జల్లే విధంగా ఆరోపణలు చేయడం సరికాదన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ఒక్కో ట్రాక్టర్ కు రూ.50 ల చొప్పున కేటాయిస్తే... ఆ డబ్బులు స్థానిక టిడిపి నేత ఆకుల ఉమామహేశ్వరరావు వసూలు చేసుకుంటున్నారు అంటూ ఆరోపణలు చేయడం భావ్యం కాదని, వాస్తవానికి ఆయనకు ఎటువంటి సంబంధం లేదన్నారు. ఇప్పటికైనా ధోనే సాంబశివరావు టిడిపి నేత ఆకుల ఉమామహేశ్వరరావు కు, ట్రాక్టర్స్ యజమానులకు క్షమాపణలు చెప్పాలన్నారు. సమావేశంలో ట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు నాయుడు వెంకటరత్నం, చలంశెట్టి సుందర రావు, రావూరి ప్రసాద్, నాయుడు వెంకటేశ్వరరావు, తోట ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# భాజపా మంగళగిరి రూరల్ కమిటీ ఎన్నిక

**మంగళగిరి, మార్చి 5, ప్రభాతవార్త :** మంగళగిరి బిజెపి రూరల్ మండల నూతన కమిటీని ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి పంచుమర్తి ప్రసాద్, రాష్ట్ర ఓబీసీ మోర్చా మీడియా కన్వీనర్ కోవెలకారు రాకేష్ జి , జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి కాండ్రు భాను కిషోర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మంగళగిరి రూరల్ మండల అధ్యక్షులు వడిగా గోవర్ధన్ మణికంఠ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. నూతన కమిటీ సభ్యులు : ఉపాధ్యక్షులుగా కటకం వెంకటేశ్వరరావు, జొన్నల సుధాకర్ రెడ్డి, నల్లబోతు లక్ష్మణ, కోవెలకారు దుర్గా లక్ష్మి, ముసునూరి నాగయ్య, ప్రధాన కార్యదర్శి గద్దె విజయ్ భాస్కర్ రెడ్డి, కార్యదర్శులుగా బొల్ల అంక బాబు, వాసి విజ్ఞాని, యుపూరి నాగరాజు, కగ్గ పవన్ , అడపా నాగేంద్రబాబు కోశాధికారి మునలి వెంకటగిరి లను ఎన్నిక చేశారు. నూతనంగా ఎన్నికైన మంగళగిరి రూరల్ కమిటీ సభ్యులను జిల్లా కార్యదర్శి పంచుమర్తి ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు.



# శ్రీ హనుమద్వైభవంపై ప్రవచనం

గుంటూరు కల్చరల్,మార్చి 5,ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై కుర్తాళం శంకరాచార్య,జగద్గురువులు శ్రీసిద్దేశ్వరానంద భారతీస్వామి వారి ఆశీస్సులతో పి.రవికిశోర్, హైమానంద్ ఆధ్వర్యంలో పిఎస్ఆర్ ఆంజనేయప్రసాద్,గిరిబాల దంపతులను స్మృత్యంకంగా ప్రసన్నవ్యాస,రామాయణ రసభారతి ఆచార్య మల్లాప్రగడ శ్రీమన్నారాయణమూర్తి చే శ్రీహనుమద్వైభవం ప్రవచన కార్యక్రమం మార్చి 5నుంచి 11వ తేది వరకు నిర్వహిస్తున్న క్రమంలోమొదటి రోజు జరిగిన సభా కార్యక్రమాల్లో అనుగ్రహభాషణం శ్రీశృంగేరీ విరూపాక్ష డాక్టర్ డి.ఎన్.దీక్షితులు,భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ బొల్లేపల్లి సత్యనారాయణ,లలితాంబ దంపతులు పాల్గొన్నారు.ఆలయ పాలకమండలి అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య,అతిథులు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అతిథులు మాట్లాడుతూ పిఎస్ఆర్ ఆంజనేయప్రసాద్ నిర్వహించిన కార్యక్రమాలు చిరస్మరణీయమన్నారు.ఆయనకు ఆంజనేయుని పట్టుదల,వినయ,విధేయతలు కలిగిన ఉత్తమ పురుషుడు అన్నారు.అనంతరం మల్లాప్రగఢ శ్రీమన్నారాయణమూర్తి హనుమద్ వైభవంపై ప్రవచిస్తూ రామాయణంలోని ఆంజనేయ పాత్రను వివరిస్తూ ఆంజనేయస్వామి శ్రీరామచంద్రుడు వదిలిన బాణం లాంటివాడన్నారు.



# పంచాయతీ స్థలాల ఆక్రమణపై అధికారుల పరిశీలన

**పెదకూరపాడు, మార్చి5, ప్రభాతవార్త:** స్థానిక పంచాయతీ పరిధిలో పాటిబండ్ల రోడ్డుకి ఇరువైపులా, క్రైస్తవ స్మశానం రోడ్డుకి ఇరువైపులా ఆక్రమణకు గురైన స్థలాలను పంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్ రాజు తాసిల్దార్ ధనలక్ష్మి ఎంపీడీవో సాయి లీలలు పరిశీలించారు. ప్రజల రవాణాకు ఇబ్బందికరంగా ఉందని స్థానిక ప్రజలు ఎంఆర్పిఎస్ నేతలు ఫిర్యాదు ఇచ్చారని వారన్నారు. ఈ విషయమై ఆక్రమణకు పూనుకున్న వారికి నోటీసులు అందించారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇనుము సామాగ్రిని తొలగించాలని హెచ్చరించారు. పంచాయతీ వారికి సహకరించకపోతే తగు చర్యలు తప్పవు అన్నారు. మండల టిడిపి అధ్యక్షులు ఏటికూరు బ్రహ్మయ్య కూటమి నాయకులు పాల్గొన్నారు.



# 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ

**క్రోసూరు( మార్చి 5, ప్రభాతవార్త ) :** క్రోసూరు మండలంలోని బయ్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బయ్యవరం గ్రామానికి చెందిన బంకా మహేష్ బాబు తన తాతయ్య బంకా యాకోబు జ్ఞాపకార్థం హెల్ప్ ఫౌండేషన్ (సత్తెనపల్లి) ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు మాట్లాడుతూ, వ్యక్తి అభివృద్ధిలో చదువు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. చిన్న ఉద్యోగం చేసుకుంటూనే సామాజిక బాధ్యతగా తన గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో బంకా మహేష్ బాబు చేస్తున్న ఈ సహాయం అభినందనీయం అన్నారు. విద్యార్థులు ఈ సహాయాన్ని గుర్తుంచుకుని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుని ఇతరులకు సహాయం చేసే మంచి మనసును కలిగి ఉండాలని సూచించారు. సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ మంచి భవిష్యత్తు కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. సాంబశివరావు కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ, ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్ మస్తాన్, ఐటీఐ కాలేజీ (సత్తెనపల్లి) ప్రిన్సిపాల్ రమేష్, ఉపాధ్యాయులు జానీ భాష, నాగమల్లేశ్వరరావు, ఉమామహేశ్వరరావు, కవిత, సరిత, విజయలక్ష్మి కుమారి, కోప్పూరి నాని తదితరులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# చింతలతండాలో స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని

**మాచర్ల, మార్చి 5 ప్రభాతవార్త:** మండల పరిధిలోని చింతలతండాలో స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని కార్యక్రమం ప్రత్యేకాధికారి ఎస్.మరియదాసు ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యం, పరిశుభ్రత, పిల్లలు, పెద్దల ఆరోగ్యంపై జాగ్రత్తలు, తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి వివరించారు. ఫాస్ట్‌ఫుడ్‌కు దూరంగా ఉండాలని, ఆరోగ్య సూత్రాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశాఖ, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశ వర్కర్లు, పంచాయతీ సిబ్బంది, పాఠశాల సిబ్బంది, డ్వాక్రా మహిళలు, గ్రామ నాయకులు, పెద్దలు పాల్గొన్నారు.



# ఘనంగా వెలగపూడి రామకృష్ణ జయంతి ఉత్సవాలు

మాచర్ల, మార్చి 5 ప్రభాతవార్త: కేసీపీ సంస్థల వ్యవస్థాపకులు వెలగపూడి రామకృష్ణ జయంతోత్సవాలు స్థానిక కిడ్స్ పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మానవ వనరుల విభాగ అధికారి ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ సంస్థ అభివృద్ధికి వెలగపూడి రామకృష్ణ చేసిన సేవలను కొనియాడారు. సంస్థలో సుదీర్ఘ సేవలందించిన వారికి బహుమతులు అందజేశారు. మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. విద్యార్థులచే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పలు విభాగాధిపతులు, అధికారులు, పాల్గొన్నారు.



# బీఎల్ఓలతో సమీక్ష సమావేశం

మాచర్ల, మార్చి 5 ప్రభాతవార్త: బీఎల్ఓలతో సమీక్ష సమావేశం పురపాలక సంఘ కార్యాలయంలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల తహశీల్దారు కిరణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ వేణుబాబుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ, గ్రామీణ బీఎల్ఓలు పాల్గొన్నారు. మ్యాపింగ్, డీఎస్ఈలు, క్లెయిమ్‌లకు సంబంధించిన వాటిపై వారికి అవగాహన కల్పించారు.

# స్వీయ రక్షణకు మార్షల్ ఆర్ట్స్ తోడ్పడుతుంది: సీఐ వెంకటరమణ

**మాచర్ల, మార్చి 5 ప్రభాతవార్త:** బాలికల స్వీయ రక్షణకు మార్షల్ ఆర్ట్స్ ఎంతో తోడ్పడుతుందని మాచర్ల పట్టణ సీఐ తురక వెంకటరమణ తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక జడ్పీ బాలికోన్నత పాఠశాల, సెయింటాన్స్ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థినులకు కరాటే, స్వీయరక్షణకు సంబంధించిన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటరమణ విద్యార్థినులకు వివిధ కరాటే పద్ధలను ప్రదర్శించారు. అనుకోని ఆపద సమయంలో తమను తాము ఎలా రక్షించుకోవాలి, ప్రమాదకర పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలి అనే విషయాలపై అవగాహన కల్పించారు. మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల శారీరక దృఢత్వంతోపాటు మానసిక ధైర్యం, ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. ఒత్తిడిని తట్టుకునే శక్తి పెరిగి మెదడు చురుగ్గా పనిచేస్తుందని తెలిపారు. ధైర్యంగా ముందుకు సాగి లక్ష్యాలను సాధించాలన్నారు. అనుమానాస్పద ఘటనలు గమనించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, మహిళల భద్రత కోసం పోలీసు శాఖ ఎల్లప్పుడూ అప్రమత్తంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఏపీ అసెంబ్లీ విజ్ఞాన యాత్రలో నరసరావుపేట ఈశ్వర్ విద్యార్థులు

**నరసరావుపేట టౌన్, మార్చి 5 ప్రభాతవార్త :** చట్టసభల పనితీరు, ప్రజాస్వామ్య విలువలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు నిర్వహిస్తున్న ఏపీ అసెంబ్లీ విజ్ఞాన యాత్ర కార్యక్రమంలో భాగంగా గురువారం నరసరావుపేటకు చెందిన ఈశ్వర్ కాలేజ్ విద్యార్థులు గురువారం శాసనసభను సందర్శించారు. విద్యార్థి దశలోనే అసెంబ్లీ సమావేశాలను ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం లభించడం పట్ల విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, ఈశ్వర్ కాలేజ్ విద్యార్థులను అసెంబ్లీకి తీసుకువచ్చి వారికి శాసనసభ కార్యకలాపాలను పరిచయం చేశారు. సభా నిర్వహణ, ప్రజాస్వామ్యంలో శాసనసభ ప్రాధాన్యతపై ఎమ్మెల్యే చదలవాడ విద్యార్థులకు వివరించారు. అలాగే ఈ సందర్భంగా రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత విద్యార్థులతో కలిసి ఆప్యాయంగా మాట్లాడి, వారితో కలిసి ఫోటోలు దిగారు. విద్యార్థులు ఈ అనుభవాన్ని ఎంతో ఆనందంగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్ కాలేజ్ చైర్మన్ మస్తాన్ షరీఫ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీమతి నజీమా, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# అమరావతిలో అంతర్జాతీయ ఫిల్మ్ సిటీ ఐకానిక్ ఐడియా

**గుంటూరు విద్య,మార్చి 5, ప్రభాతవార్త:** అమరావతిలోని 500 ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ఫిల్మ్ సిటీ ఏర్పాటు కోసం రాష్ట్ర ఐటి శాఖామంత్రి నారా లోకేష్ ముంబైలో ప్రముఖ బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ తో చర్చలు జరపడం చూస్తుంటే ఒక మహత్తరమైన ఐకానిక్ ఐడియాకు శ్రీకారం చుట్టినట్లేనని మూవీ ఆర్టిస్టుల అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ 24 విభాగాల యూనియన్( మా ఏపి) వ్యవస్థాపకులు,సినీదర్శకుడు దిలీప్ రాజా తెలిపారు.గుంటూరులో మంగళవార్ర మీడియాతో మాట్లాడుతూ సింగిల్ విండోపద్ధతిద్వారా సినిమా షూటింగ్‌లకు అనుమతులు ఇచ్చేందుకు అటు ప్రభుత్వం ఇటు టాలీవుడ్ ముందుకువచ్చే అవకాశాలున్నాయన్నారు. ఎకో స్విస్టపైసినిమా షూటింగ్‌లు ఏర్పాటు జరిగితే అమరావతిలో సకల హైటెక్ హంగులతో హాలీవుడ్ రేంజ్ లో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీతో సినిమాల నిర్మాణ అందుబాటులోకొస్తుందని ఆయన పేర్కొన్నారు.ఇప్పటివరకు పదుల సంఖ్యలో స్టుడియోలు,వందకు పైగా మల్టిప్లెక్స్ లు, నిరంతరంగా సినిమాల షూటింగ్‌లు,ప్రీరీలీజ్ ఈవెంట్లు, సక్సెస్ మీట్లు అన్నీ హైదరాబాద్ కే పరిమితమయ్యాయని ఆయన వివరించారు.అమరావతిలో అంతర్జాతీయ స్థాయిలో ఫిల్మిసిటీ ఏర్పాటు వలన ఆంధ్ర రాజధాని అమరావతి రానున్న రోజుల్లో కేరాఫ్ సినిమాగా రూపాంతరం చెందుతుందనే ఆశాభావాన్ని దిలీప్ రాజా వ్యక్త చేశారు .దీనివలన టూరిజం అభివృద్ధి చెందటమే కాకుండా ఉపాధి అవకాశాలు అధికమవుతాయన్నారు.వేలాది సినీకార్మికులకు జీవనోపాధి దొరుకుతుందని ఆయన తెలిపారు. అమరావతిలో అంతర్జాతీయ స్థాయిలో ఫిలింసిటీ ఏర్పాట్లు కోసం ముందస్తు చర్యలను ఆచరణలో పెట్టిన మంత్రి నారా లోకేష్ కు మా ఎపి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లుగా ఆయన చెప్పారు.సినిమా నిర్మాత దర్శకులు,అత్యధికశాతం టెక్నీషియన్లు ఆంధ్రాకు చెందినవారే ఉండిన నేపధ్యంలో సినీపరిశ్రమను అమరావతి కు తరలించేందుకు ఆయా ఆంధ్రులు మాతృభూమిపై మమకారం చూపించాల్సిందిగా దిలీప్ రాజా మనవి చేశారు .మీడియ సమావేశం లో దర్శకుడు అచ్చన శ్రీనివాస్ యాదవ్,సహాయ దర్శకుడు గాజులపల్లి రాముడు పాల్గొన్నారు



# ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగాలు సాధించిన ఎంఏఎం విద్యార్థులు

**నరసరావుపేట టౌన్, మార్చి 5,ప్రభాతవార్త :** ఎంఏఎం గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ లో గురువారం 202526 సంవత్సరానికి హైదరాబాద్ కు చెందిన ప్రముఖ కంపెనీ డాటాపాయింట్ ఇన్ఫో సొల్యూషన్స్ ప్రాంగణ ఎంపికలు నిర్వహించారని కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను వ్రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్ మరియు పర్సనల్ ఇంటర్వ్యూ ప్రక్రియల ద్వారా మొత్తం 5 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు కళాశాల చైర్మన్ మేదరమెట్ల శేషగిరిరావు తెలిపారు. భవిష్యత్తులో ఏఐ కారణంగా కంపెనీలు క్యాంపస్ లో నేరుగా స్పెషల్ డ్రైవ్లను నిర్వహించకపోవచ్చని, కాబట్టి విద్యార్థులు లోతైన సాంకేతిక నైపుణ్యాలను నేర్చుకోవడాన్ని ప్రాధాన్యతగా తీసుకుని జాగ్రత్తగా ముందుగా సిద్ధమవ్వాలని శేషగిరిరావు విద్యార్థులకు సూచించారు. ఎంపికైన విద్యార్థులకు వార్షిక వేతనం రూ. 2.4 లక్షల వరకు ఉంటుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సాదినేని రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్లేస్మెంట్స్ ఆఫీసర్ ప్రొఫెసర్ జె. రవిశంకర్, ఎంసిఏ విభాగాధిపతి నవీన్, సీఎస్సి విభాగాధిపతి రాధికా ఉద్యోగాలు పొందిన విద్యార్థులను అభినందించారు.



